జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 23 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఆకాశమే హద్దుగా.. అదే కీలకం

- ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం కీలకమైన విభాగం
- అన్ని అనుబంధ విభాగాలలో కూడా ఈ విభాగం సభ్యులు చురుగ్గా పాల్గొనే అవకాశం ఉంటుంది
- ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడానికి మీకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి

# మేమెలా మద్దతిస్తాం..



- ఉప రాష్ట్రపతి ఎన్నికపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- టీడీపీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా ఉంది దేశం గౌరవించదగ్గ వ్యక్తి సీపీ రాధాకృష్ణన్
- తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశాలు ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి
- ఏపీలో అధికార టీడీపీ-జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ప్రకటించాయి.

**ఢిల్లీ**

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన తెలుగు అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి కాకుండా ఎన్డీయే ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వడంపై ఏపీ సీఎం చంద్రబాబు వివరణ ఇచ్చారు. టీడీపీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా ఉందని ఆయన తెలిపారు. కాబట్టి ఎన్డీయే అభ్యర్థికే తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా3లో



## ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

- క్రిమినల్ నేతల బిల్లుపై ప్రధాని మోదీ
- అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించింది
- ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు
- ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుంది



## జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?


- అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు
- కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

## నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..



- జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతా
- తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదు
- ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తా
- బీజేపీలో చేరతాడన్న ప్రచారానికి బ్రేక్ వేసిన డీకే

## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..



- గోడ దూకి లోపలికి వెళ్లిన చొరబాటుదారుడు
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం
- జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి

## పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య
- భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని
- 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట.. అదే ఏడాది జరిగిన జోధ్‌పుర్ తొక్కిసలాట
- కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదు



# సాస్కి కింద అదనంగా ఐదు వేల కోట్లు ఇవ్వండి



- కేంద్ర ఆర్థికమంత్రిని కోరిన సీఎం చంద్రబాబు
- సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్లు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి
- తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నా

**అమరావతి**

ఢిల్లీ వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన - మిగతా3లో




## చోద్యం చూస్తున్నారా?

- 'బీహార్ ఓట్ల తొలగింపు'లో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదే
- కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు
- బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి.

# యూరియా కొరతపై విజిలెన్స్ నిఘా

- రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దు
- జిల్లాల వారీగా మానిటరింగ్
- కలెక్టర్లకు సీఎస్ విజయానంద్ ఆదేశం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులతో సమీక్ష



**అమరావతి**

యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. - మిగతా3లో

# ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

**గయా:** రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు



నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కుంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపథం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు.

ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురువారం అసెంబ్లీలో 'నమస్తే సద వత్సలే మాతృభూమి' అంటూ ఆరెస్సెస్ గీతాన్ని ఆలపించాడు. దాంతో ఆయన బీజేపీలో చేరతారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో డీకే ఆ ప్రచారానికి తెరదించారు. తాను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడినని, జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టంచేశారు. డీకే శివకుమార్ శుక్రవారం విధానసౌధలో మీడియాతో మాట్లాడుతూ.. తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదని అన్నారు. తాను నికార్సయిన కాంగ్రెస్ వాడినని వ్యాఖ్యానించారు. తన జీవితం, తన రక్తం అన్నీ కాంగ్రెస్ పార్టీకే అంకితమని చెప్పారు. ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తానని అన్నారు.

ఆరెస్సెస్ గీతం పాడటం గురించి ప్రశ్నించగా.. తాను జనతాదళ్, బీజేపీ గురించి ఎలా అధ్యయనం చేశానో, అలాగే ఆర్ఎస్ఎస్ గురించి కూడా తెలుసుకున్నానని డీకే శివకుమార్



చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీపై తనకు అవగాహన ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తాలూకా, జిల్లా కేంద్రాల్లో విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తూ ఆర్ఎస్ఎస్ తనను ఎలా బలోపేతం చేసుకుంటుందో తనకు తెలుసని చెప్పారు. రాజకీయంగా తమ మధ్య భేదాభిప్రాయాలు ఉండవచ్చునని, కానీ ఒక నాయకుడిగా తన ప్రత్యర్థుల్లో ఎవరు తనకు మిత్రులో, ఎవరు తనకు శత్రువులో తెలుసుకోకుండా ఉండలేను కదా?' అన్నారు. అందుకే తాను ఆర్ఎస్ఎస్ చరిత్రను కూడా చదివానని, కొన్నిసార్లు మన ప్రత్యర్థుల్లో కూడా కొన్ని మంచి లక్షణాలు ఉంటాయని, వాటిని మనం గమనించాలని, తాను అదే చేశానని డీకే శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతల ధర్మస్థల యాత్రపై స్పందిస్తూ.. బీజేపీ ఒక బలహీనపడిన శక్తని, వారు చేస్తున్నదంతా కేవలం రాజకీయమేనని విమర్శించారు. అయితే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌పై ఆరోపణలు చేసిన కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడి అరెస్టును ఆయన సమర్థించారు. రాజకీయాల్లో ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని డీకే అన్నారు. ప్రత్యర్థులైనా సరే వారి ఆత్మగౌరవానికి భంగం కలగకూడదని చెప్పారు. ఈ రోజు వారిపై మాట్లాడిన వారు, రేపు మనపై కూడా మాట్లాడవచ్చునని, కాబట్టి అలాంటి వాటిని సమర్థించకూడదని అన్నారు.

# పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై శుక్రవారం జరిగిన అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ప్రతిపక్షాల విమర్శలను తోసిపుచ్చుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ అటువంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. పదేళ్లలో.. భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని.. భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జరిగిన జోధ్‌పుర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్, 2013 రతన్‌గఢ్, 2023లో మధ్యప్రదేశ్, 2024 హాథ్రస్ వంటి ఘటనల్లో జరిగిన తొక్కిసలాటల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పుడు భాజపా నేతలు ఏం చేశారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది జనవరిలో



ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించడాన్ని గర్వంగా భావించి పెద్దమొత్తంలో అభిమానులు రావడంతో చిన్నస్వామి స్టేడియంలో దుర్ఘటన జరిగిందన్నారు. ఒక్కోసారి ప్రజల అంచనాలకు తలవంచాల్సి వస్తుంది కాబట్టి తాము కూడా విజయోత్సవంలో పాల్గొన్నామన్నారు. జూన్‌లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ పలువురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికారులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. అయితే ఆర్సీబీ విజయోత్సవ ఈవెంట్‌లో భాగంగా తీవ్ర భద్రతా వైఫల్యం కనిపించిందని గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులను మాత్రమే మోహరించారని, ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌లు లేవని చెప్పింది. ఇందులో పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ వెల్లడించింది. ఇప్పటికే ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ బోర్డు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును విచారిస్తోంది.

# చోద్యం చూస్తున్నారా?

బీహార్ ఓటర్ల తొలగింపు వ్యవహారంలో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల తరపున స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని కోర్టు అభిప్రాయపడింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడిన అంశంపై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ అంశంపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో.. ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. ఇందులో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ చేయలేదు అని ఈసీ పేర్కొంది.

ఈ క్రమంలో పార్టీల నిష్క్రియతపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "మీరు ఏమి చేస్తున్నారు?.. చోద్యం చూస్తున్నారా? అంటూ రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి విపక్షాలను ప్రశ్నించింది. ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదేనని.. కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు వ్యాఖ్యానించింది. బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి. అసలు రాజకీయ నాయకులు ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారు? అని నిలదీసింది. ఈ కేసులో 12 ప్రధాన రాజకీయ పార్టీలను ఇంప్లీడ్(పక్షాలుగా చేరుస్తూ) చేస్తూ.. పార్టీలు తమ కార్యకర్తలకు ఓటర్ల ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేయాలని.. %జుజ×%






సూచించిన 11 పత్రాలు లేదంటే ఆధార్ కార్డు ఆధారంగా ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపుపై ఈసీ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు.. ఆగస్టు 1న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల వివరాలు రాష్ట్రంలోని 38 జిల్లాల ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రచురించాం మరణాలు, ఇతర ప్రాంతాలకు వలస, డూప్లికేట్ నమోదు కారణాలతో తొలగింపు ప్రక్రియ కొనసాగింది భౌతిక ప్రతులను పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించబడ్డాయి. ప్రచారం కోసం పత్రికలు, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేశాం. ఈ చర్యలు ఆగస్టు 14న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి

### బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు విచారణ

బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఎందుకు తొలగించారో.. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని పొందాలంటే పూర్తి పారదర్శకత అవసరం. తొలగించిన ఓటర్ల బూత్‌వారీగా జాబితా.. తొలగింపు కారణాలతో సహా.. జిల్లా స్థాయిలో పంచాయతీ కార్యాలయాల్లో అలాగే ఆధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అదే సమయంలో.. ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా ఉపయోగించవచ్చు అని కోర్టు గత ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ :** కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45 శాతం రాయితీకి సమానం అని, రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?

**తిరువనంతపురం:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన



ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి"అని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతాపరమైన ఉల్లంఘన చోటుచేసుకుంది అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి, గోడ దూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొరబాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి 2023లో పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు అయిన డిసెంబరు 13న ఆ ఘటన చోటుచేసుకోవడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు ఆ నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.


ఉత్తర్‌ప్రదేశ్ వ్యక్తిగా గుర్తింపు..

తాజా ఘటనలో పేర్కొన్న నిందితుడిది ఉత్తర్‌ప్రదేశ్. అతడి పేరు రామా అని అధికారులు వెల్లడించారు. 20 ఏళ్ల ఆ వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అతడు ఏ ఉద్దేశంతో ఇలాంటి చర్యకు పాల్పడ్డాడో తెలుసుకునేందుకు ఐబీ, దిల్లీ పోలీసులకు చెందిన ప్రత్యేక విభాగం అతడిని ప్రశ్నిస్తోంది.

# ఆకాశమే హద్దుగా.. అదే కీలకం

**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ పబ్లిసిటీ వింగ్ ఆకాశమే హద్దుగా పనిచేయాలని.. ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని.. ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, అన్ని జిల్లాల ప్రచార విభాగం అధ్యక్షులతో సమావేశం శుక్రవారం జరిగింది.

ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం కీలకమైన విభాగం. అన్ని అనుబంధ విభాగాలలో కూడా ఈ విభాగం సభ్యులు చురుగ్గా పాల్గొనే అవకాశం ఉంటుంది. ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడానికి మీకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పబ్లిసిటీ వింగ్‌లో మనకు ఉన్న అవకాశాన్ని వినియోగించుకుని ఎంత ఉత్సాహంగా పనిచేయగలిగితే అంత గుర్తింపు వస్తుంది. ఆకాశమే హద్దుగా మనం పనిచేసే అవకాశం ఈ విభాగంలో ఉంటుంది" అని సజ్జల పేర్కొన్నారు. "ఈ వింగ్‌లో కష్టపడి పనిచేసి తగిన



గుర్తింపు తెచ్చుకునే అవకాశాలు కూడా మీకు ఎక్కువగా ఉంటాయి. పార్టీని బలోపేతం చేయడం కోసం ఈ విభాగం ఎంతవరకు ఉపయోగపడుతుందనేది మీరు అంచనాలు వేసుకుని తగిన విధంగా పనిచేయగలిగేలా ఉండాలి. ఇందుకు తగిన విధంగా కమిటీల నియామకం జరగాలి. పార్టీ లైన్‌కి తగ్గట్లుగా ముందుకెళుతూ విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచడంలో ముందుండి ఉత్సాహంగా పనిచేయాలి. క్రియాశీలకంగా పనిచేసే సైన్యంలో మీరు భాగస్వాములవ్వాలి. చంద్రబాబు తప్పుడు ప్రచారంతో, అబద్ధాలను నిజమని నమ్మించడంలో ముందుంటారు. మన పార్టీ ప్రజల పక్షంగా ఉంటుంది కానీ ఎప్పుడూ తప్పుడు ప్రచారాలను నమ్ముకోలేదు. ప్రజల అభిప్రాయలకు అనుగుణంగా మనం ముందుకెళ్ళాలి. రాష్ట్రాన్ని దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత జగన్‌ది. చంద్రబాబు అబద్ధపు మాయా ప్రపంచాన్ని ప్రజల ముందు తేటతెల్లం చేయాలి. పార్టీ అనుబంధ విభాగాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి పార్టీని, అధినేతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్ళాలి. నిర్మాణాత్మకంగా కమిటీల నియామకం చేసుకుని ముందుకెళదాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్ధేశం చేశారు.

# ఈ అరాచకాలకు చంద్రబాబే రాజగురువు'

**తాడేపల్లి :** టీడీపీ ఎమ్మెల్యేలు,మంత్రులు చేస్తున్న గలీజు పనులకు చంద్రబాబు నాయుడే రాజగురువు అని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ ధ్వజమెత్తారు. టీడీపీ అనేది డర్టీ పార్టీ అని, ఆ పార్టీ నేతలు చేసేవన్నీ డర్టీ పనులేనని మండిపడ్డారు. ఈ రోజు(శుక్రవారం, ఆగస్టు 22వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన పోతిన మహేష్.. 'జనానికి టీడీపీ అనే డర్టీ పార్టీ మీద చిరాకు వేసింది. పబ్లిక్‌గా బూతు పనులు చేస్తున్న ఎమ్మెల్యేలకు చంద్రబాబు వత్తాసు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, అరాచకాలకు చంద్రబాబు రాజగురువు. ఈ 15 నెలల్లో అరాచకాలు చేసిన ఏ ఎమ్మెల్యేపైనైనా చర్యలు తీసుకున్నారా? ఏమైనా అరెస్టులు చేశారా? బోను ఎక్కించారా? చట్ట ప్రకారం ఎవరి మీదైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. గత వారం రోజులుగా టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల అవినీతి అరాచకాలపై పుంఖాను పుంఖాలుగా వార్తలు వచ్చాయి. అటవీ శాఖ ఉద్యోగుల మీద దాడి చేసిన ఎమ్మెల్యే బుడ్డా మీద ఏం చర్యలు తీసుకున్నారు?, డీలర్లతో కమీషన్ల వ్యవహారం బయటపడితే అచ్చెన్నాయుడు మీద ఎందుకు చర్యలు



తీసుకోలేదు?, కనీసం విచారణకు కూడా ఎందుకు ఆదేశించలేదు?, రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇవ్వాలని సిఫార్సు చేసిన ఇద్దరు ఎమ్మెల్యేలు, హోంమంత్రి అనిత మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు?, ఒక్కరి మీదనైనా చర్యలు తీసుకునే దమ్ము చంద్రబాబుకు లేదు. ఎమ్మెల్యే నసీర్ వేధింపులతో ఒక మహిళ ఆత్మహత్యాయత్నం చేస్తే చర్యలు తీసుకోలేదు ఎందుకు?, మహిళా ప్రొఫెసర్ మీద వేధింపులకు దిగిన కూన రవికుమార్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు?, ఎమ్మెల్యేల మీద చంద్రబాబు సీరియస్ అని ఎల్లోమీడియాలో స్క్రోలింగ్ వేయించుకుని చేతులు దులుపుకున్నారు. జూ.ఎన్టీఆర్‌ని బూతులు తిట్టిన ఎమ్మెల్యే మీద ఏం చర్యలు తీసుకున్నారు?, బాధితులు పోలీసు స్టేషన్లకు వెళ్తే తిరిగి వారిమీదే కేసులు పెట్టే సంస్కృతి ఇప్పుడే చూస్తున్నాం. అటవీశాఖ అధికారుల మీద దాడి చేస్తే పవన్ కళ్యాణ్ మౌనం వహించారు. పవన్‌ని నమ్ముకుంటే ఎవరైనా నట్టేట ముసుగుతారు. సుగాలి ప్రీతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వ్యవహారాల్లో ఏం చేశారు?, చంద్రబాబు ప్రయోజనాలే తప్ప పవన్‌కు ప్రజలతో పనిలేదు. చంద్రబాబు పాలన రాక్షస పాలనఈ అరాచకాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పే టైం దగ్గర్లోనే ఉంది' అని హెచ్చరించారు.

# అరుణ చుట్టూ రాజకీయం

**నెల్లూరు :** వైసీపీలో వైభోగం అనుభవించింది, కూటమి వచ్చాక పాత పరిచయాలతో రెచ్చిపోయింది. చివరకు జైలు కెళ్లింది. సింపుల్ గా ఇదీ అరుణ స్టోరీ. ఆమె జైలుకెళ్లడంపై రెండు పార్టీల నేతలు తీవ్ర వాదోపవాదాలు చేసుకుంటున్నారు. ఆమె వైసీపీ అంటే కాదు, టీడీపీ అంటున్నారు. మీ పార్టీ ఆమెను పెంచి పోషించిందంటే, మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఆటలు సాగాయంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. ఆమెకు సహకరించిన నేతలు మాత్రం తేలుకుట్టిన దొంగల్లా సైలెంట్ అయ్యారు. నిడిగుండ అరుణ సోషల్ మీడియా అకౌంట్లు చూస్తే మాత్రం ఆమె ఏ పార్టీనో, ఏ పార్టీకి మద్దతిస్తారో, ఏయే అధికారులతో ఫొటోలు దిగారనేది స్పష్టంగా తెలిసిపోతుంది. వైసీపీ హయాంలో వైభోగం.. నిడిగుండ అరుణ అలియాశ్ దిశ అరుణ.. వైసీపీ హయాంలో ఆమె తనను తాను దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షురాలిగా చెప్పుకునేది. అందుకే ఆమె దిశ అరుణ అయ్యారు. దిశ అరుణగా రాజకీయ నాయకులతో కలసి మెలసి తిరిగేది, వారి బర్త్ డే వేడుకలకు హాజరై కేక్ తినిపించేది. ఆ వీడియోలు, ఫొటోలన్నీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వైసీపీ ఆఫీస్ లో ఆమె పెట్టిన ప్రెస్ మీట్ వీడియోలు కూడా ఇప్పుడు వైరల్ గా మారాయి. వైసీపీ పార్టీ నేతగా అరుణ ప్రచారం చేసుకున్నారని, ఆ పార్టీ నేతలు కూడా ఆమెకు సహకరించారని టీడీపీ వెటకారం చేస్తోంది. అయితే ఇక్కడ వైసీపీకి తప్పించుకునే అవకాశం కూడా లేదు. ఫొటోలు, వీడియోలు, అన్నీ పగడ్బందీగా ఉండటంతో సోషల్ మీడియా దెబ్బకి వైసీపీ తేలు కుట్టిన దొంగలా మారింది. టీడీపీ సంగతేంటి..? వైసీపీ హయాంలో ఆమె తప్పులు చేసింది సరే, మరి కూటమి వచ్చాక అయినా ఆ తప్పులకు లెక్కలు చెప్పాలి కదా. కానీ ఇప్పుడు కూడా అదే జరిగింది. వాస్తవానికి అరుణ ప్రియుడు శ్రీకాంత్ పెరోల్ పై విడుదల కావడం మరింత సంచలనంగా మారింది. మీడియా హడావిడి వల్ల అసలు విషయం బయటకు పొక్కడంతో ప్రభుత్వం నష్టనివారణ చర్యలు తీసుకుంది. శ్రీకాంత్ పెరోల్ రద్దయింది, బెదిరింపుల



కేసులో అరుణ అరెస్టై జైలుకెళ్లింది. అయితే ఈ పెరోల్ కోసం టీడీపీ ఎమ్మెల్యేలు కొందరు కృషి చేశారనే ఆరోపణలు పార్టీని ఇబ్బంది పెట్టాయి. తనకే సంబంధం లేదని, తన నియోజకవర్గానికి చెందిన వారు వస్తే పెరోల్ కోసం సిఫారసు చేశానని, అయినా తన లేఖ వల్ల పెరోల్ రాలేదంటూ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరణ ఇచ్చారు. మరికొందరు నేతల పేర్లు వినపడుతున్నా వారు బయటకు రావడానికి జంకుతున్నారు. అంతా ఆ ఫోన్లలోనే.. అరెస్ట్ సమయంలో నిడిగుండ అరుణ నుంచి పోలీసులు రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్లలో అసలు వ్యవహారం అంతా ఉందని తెలుస్తోంది. పోలీస్ అధికారుల వ్యవహారాలు కూడా అందులో ఉన్నాయట. అదే సమయంలో రాజకీయ నాయకులతో ఆమె దిగిన ఫొటోలు, ఆడియో కాల్స్ రికార్డింగ్ లు కూడా ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజం ఎంతున్నా.. అందులోనీ సమాచారం అంతా బయటకు వస్తుందని ఆశించలేం. ఈ విషయంలో తలాపాపం తిలా పిడికెడు అన్నట్టుగా ఉంది వ్యవహారం. ఆమె బాధితులు అన్ని పార్టీల్లోనూ, చివరకు ప్రభుత్వ విభాగాల్లో కూడా ఉండటం విశేషం. సో అందరూ దొంగలే కాబట్టి, అందరూ సైలెంట్ గానే ఉన్నారు. ఈ వ్యవహారంలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం మినహా ఇంకో అడుగు ముందుకు వేయడం లేదు.

# షర్మిళకు దారేదీ...



**కడప :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళుతున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది. అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటుపడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా? అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కాంగ్రెస నాయకులు కూడా... రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు. ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళ్లున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## సాస్కి కింద అదనంగా ఐదు వేల కోట్లు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.
తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి..ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

## మేమెలా మద్దతిస్తాం..

-మొదటిపేజీ తరువాయి

దేశం గౌరవించదగ్గ వ్యక్తి సీపీ రాధాకృష్ణన్ అని తెలిపారు. ఆయన దేశానికి, ఉప రాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని ఆకాంక్షించారు. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశాలు ఉంటేనే అభ్యర్థిని పెట్టాలని ఇండియా కూటమికి చంద్రబాబు సూచించారు. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. అది కాకుండా ఎన్డీయే కూటమిలో ఉన్నప్పుడు ప్రతిపక్ష (ఇండియా కూటమి) అభ్యర్థికి ఎలా మద్దతిస్తామని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. ఏపీలో అధికార టీడీపీ-జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ప్రకటించాయి. తెలుగు వ్యక్తి కాకుండా ఎన్డీయే అభ్యర్థికి అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలపడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. బీజేపీ అంటే బాబు, జగన్ , పవన్ కల్యాణ్.. ఈ ముగ్గురు మోదీ తొత్తులే అని విమర్శించారు. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే అని మండిపడ్డారు. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు అని.. వైసీపీది తెర వెనుక అక్రమ పొత్తు అని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో %చీణాా% కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని షర్మిల మండిపడ్డారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్లీ దాసోహం అన్నారని విమర్శించారు. ఐదేళ్లు దోచుకుతిన్నది దాచుకోవడానికి బీజేపీకి జై కొట్టారని అన్నారు. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన %=ూా% వాడికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

## యూరియా కొరతపై విజిలెన్స్ నిఘా

-మొదటిపేజీ తరువాయి

క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు తాము గుర్తించినట్టు అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటులో ఉంచామని వెల్లడిస్తున్నారు. యూరియా, ఎరువుల సరఫరా ఎక్కువగా ఉందని అధికారులు వివరించారు. ఇంతే కాకుండా.. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# పాపం...కమ్మ నేతలు

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ప్రస్తుత మంత్రి వర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కొందరు నేతలు విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. సీనియర్ నేతలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం నేతలు కూడా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ రెండు జిల్లాలకు చెందిన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలకు కేబినెట్ లో ఐదేళ్లు అవకాశం దక్కే ఛాన్స్ లేదంటున్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు కావడమే మంత్రి వపదవి దక్కకపోవడానికి ప్రధాన కారణంగా చెప్పాలి.. ఇప్పటికే చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఐదు గురు కమ్మ సామజికవర్గం నేతలు ఉండటమే అందుకు కారణం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మంత్రులుగా నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్ లు కేబినెట్ లో ఉన్నారు. ఇందులో నలుగురు టీడీపీకి చెందిన వారు కాగా, ఒక్కరు జనసేనకు చెందిన వారు.ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిగినా చంద్రబాబును తప్పిస్తే మిగిలిన నలుగురిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు లేవనే చెప్పాలి. ఎందుకంటే వీరు యాక్టివ్ గా ఉండటంతో పాటు ప్రాంతాల వారీగా పట్టున్న నేతలు. రాయలసీమలో పయ్యావుల కేశవ్, గుంటూరు జిల్లాలో నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్, ప్రకాశం జిల్లా నుంచి గొట్టిపాటి రవికుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నలుగురిని తప్పించే అవకాశం లేకపోవడంతో గుంటూరు జిల్లా కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు ఇక మంత్రి పదవిపై ఆశ వదులకోవాల్సిందే. గుంటూరు జిల్లాలో సీనియర్ నేతలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి వాళ్లున్నారు. గుంటూరు జిల్లాలో ఇప్పటికే నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ ఉండటంతో మరొకరికి మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. అందుకే వీరిలో కొందరికి మాత్రం ఏదో ఒక కేబినెట్ ర్యాంక్ పదవి దక్కే అవకాశాలున్నాయంటున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు మాత్రం ఈ దఫా కేబినెట్ లో చోటు దక్కడం కష్టంగానే ఉంది. ఇక కృష్ణా జిల్లాలో కమ్మ సామాజికవర్గం నేతలున్నప్పటికీ వారిలో పెద్దగా సీనియర్లు లేకపోవడం కొంత కలసి వచ్చే అంశమే. గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారే. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఒకరకంగా సీనియర్ అనే చెప్పుకోవాలి. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక బీజేపీ నుంచి కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి కూడా ఆ సామాజికవర్గమే అయినా బీజేపీ కేంద్ర నాయకత్వం విస్తరణలో వీరిద్దరికీ చోటు కల్పిస్తుందని చెప్పలేని పరిస్థితి. ఇందులో కామినేని సీనియర్. సుజనా చౌదరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. కృష్ణా జిల్లాలో బీసీ వర్గానికి చెందిన కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి కూడా ఉండటంతో కూటమిలోని కమ్మ సామాజికవర్గం నేతలకు కేబినెట్ లో చోటు దక్కే ఛాన్స్ లేదు.

## సంపాదకీయం

# చంద్రయాన్ విజయోత్సవం భారతావనికి గర్వ కిరీటం

భారతదేశం శాస్త్రసాంకేతిక రంగంలో సాధించిన విజయాలలో అంతరిక్ష పరిశోధనకు ఒక ప్రత్యేక గౌరవ స్థానం ఉంది. ప్రపంచం లోని అగ్రరాజ్యాల సరసన నిలబడి, స్వంత ఉపగ్రహాలను ప్రయోగించి, చంద్రుడి వైపు దూసుకెళ్లిన భారత్, 2023 ఆగస్టు 23న ఒక అపూర్వ ఘట్టాన్ని సృష్టించింది. ఆ రోజు చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగింది. ఇది భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో మాత్రమే కాకుండా, ప్రపంచ అంతరిక్ష చరిత్రలోనూ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన ఘనత. ఈ సంఘటనకు గుర్తుగా భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 23న "జాతీయ అంతరిక్ష దినోత్సవం"గా జరుపుకోవాలని నిర్ణయించింది. భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణం 1962లో విక్రమ్ సారాభాయ్ దూరదృష్టితో ప్రారంభమైంది. 1975లో తొలి ఉపగ్రహం ఆర్యభటను కక్ష్యలో ప్రవేశపెట్టడం ద్వారా భారత్ అంతరిక్ష శాస్త్రంలో తన అడుగులు వేసింది. అప్పటి నుంచి ఇస్రో వందలాది ఉపగ్రహాలను ప్రయోగిస్తూ వాతావరణ అంచనాలు, టెలి కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్, వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో అపారమైన సహకారం అందిస్తోంది. 2013లో మంగళ యాన్ మిషన్ విజయంతో అమెరికా, రష్యా, యూరప్ తరువాత మంగళ గ్రహాన్ని చేరుకున్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. ఈ మిషన్ కేవలం 450 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తయి, ప్రపంచాన్ని ఆశ్చర్య పరిచింది. 2023లో చంద్రయాన్-3 మిషన్ ద్వారా భారత్ మరొక మైలురాయిని చేరుకుంది. అమెరికా, రష్యా, చైనా తరువాత చంద్రుడి మీద దిగిన నాలుగో దేశం భారత్. కానీ చంద్రుడి దక్షిణ ధ్రువంలో విజయవంతంగా ల్యాండింగ్ చేసిన ప్రపంచంలోనే మొదటి దేశం భారత్ కావడం ఈ విజయానికి అపూర్వతను తెచ్చింది. 3.84 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రునిపై "విక్రం ల్యాండర్" క్షణాల్లో సాఫల్యంగా దిగడం, "ప్రజ్ఞాన్ రోవర్" పరిశోధనలకు శ్రీకారం చుట్టడం, చంద్రుని ఉపరితలంలో సల్ఫర్, అల్యూమినియం, కాల్షియం, ఇనుము వంటి మూలకాల జాడలు గుర్తించడం వంటి విజయాలు ప్రపంచాన్ని భారత ప్రతిభ వైపు మరల్చాయి. ఇది కేవలం 615 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తవడం, అమెరికా లేదా రష్యా మిషన్ల ఖర్చుతో పోలిస్తే చాలా తక్కువ కావడం ఇస్రో సామర్థ్యానికి నిదర్శనం. ఈ విజయాన్ని గుర్తు చేసుకోవడమే కాక, దేశ భవిష్యత్తు తరాలకు ప్రేరణనివ్వడం కోసం ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకోవడం నిర్ణయాత్మకం. ఈ దినోత్సవం శాస్త్రవేత్తల అంకితభావానికి గౌరవం మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో శాస్త్రాసక్తిని పెంపొందించే అవకాశం కూడా. పాఠశాలలు, కళాశాలల్లో శాస్త్ర ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు, ఖగోళ పరిశీలన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతకు పరిశోధనా తపన కలిగించవచ్చు. అంతరిక్ష సాంకేతికత కేవలం శాస్త్ర ప్రగతికే పరిమితం కాదుబీ అది సామాజిక-ఆర్థిక అభివృద్ధికి మూల స్తంభం. ఉపగ్రహాల సహాయంతో గ్రామీణ ప్రాంతాల్లో టెలి మెడిసిన్, ఆన్‌లైన్ విద్య, వాతావరణ హెచ్చరికలు అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయ రంగంలో రిమోట్ సెన్సింగ్ ద్వారా పంటల స్థితి, నీటి వనరుల వినియోగం సమర్థవంతంగా జరుగుతోంది. భవిష్యత్తులో గగన యాన్ మిషన్ ద్వారా భారతీయ వ్యోమగాములు అంతరిక్షంలోకి అడుగుపెట్ట బోతున్నారు. అలాగే శుక్రయాన్, అదిత్య-ఎల్1 (సూర్య పరిశోధన), మరికొన్ని మార్స్, వెనస్ మిషన్లు కూడా రూపుదిద్దుకుంటున్నాయి. అందువల్ల జాతీయ అంతరిక్ష దినోత్సవం ఒక జ్ఞాపక దినం మాత్రమే కాదు, అది భారత శాస్త్ర స్ఫూర్తికి ప్రతీక, భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచి. విక్రమ్ సారాభాయ్ ప్రారంభించిన యాత్రను ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహానుభావులు కొనసాగించారు. ఇప్పుడు ఈ వారసత్వాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు కొత్త ఎత్తులకు తీసుకెళుతున్నారు. ఆగస్టు 23 మన జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచిపోయే "భారత అంతరిక్ష గౌరవ దినం".

# ఆంధ్రులకు గర్వకారణం 'ఆంధ్రకేసరి'



టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోద రాయుని పాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండో యేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడప వలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరారు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకసారి ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్క చేయని ఆంధ్ర నాయకులలో మొదటి వారు ప్రకాశం. 1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చారు. ఆయన సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నేండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదె కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారం లోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రి వర్గంలో ఆయన రెవిన్యూ మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు. సామాన్య ప్రజల సంక్షేమార్థమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితులు అయినారు. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవ సమయంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమ దశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/- గౌరవభృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి ఆయనది. ఆంధ్రజాతికి తిరుగులేని నాయకుడుగా వెలిగిన ప్రకాశం తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది, 1957 మే నెల 20వ తేదీన దివంగతు లయ్యారు.

# తొలి తెలుగు క్రైస్తవ కవి



ఆంధ్రక్రైస్తవ సంకీర్తనా పితా మహులు, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడు అని పిలువబడే కవిశేఖరుడు చౌదరి పురుషోత్తం పేరు వినని, ఆయన పాట గానం చేయని తెలుగు క్రైస్తవులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ప్రముఖ వాగ్గేకారుల, ముఖ్యంగా త్యాగ రాయ కృతులతో గేయకవిత శిఖరాయమాన ప్రాభవాన్ని సంతరించుకొన్న 19వ శతాబ్దిలో, హిందూ దేవుళ్ళనే కీర్తించేందుకు కృతులుగాని, కీర్తనలు గాని కోకొల్లలుగా జన బాహుళ్యానికి అందుబాటులోకి వచ్చిన తరుణంలో 19వ శతాబ్ది పూర్వార్ధం లోనే మొట్ట మొదటి సారిగా అన్య మతానికి చెందిన దేవుని కీర్తించేందుకు కీర్తనలను రచించిన కవి పురుషోత్తమ చౌదరి. 19వ శతాబ్దిలో క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మనసా, వాచా, కర్మణా, క్రైస్తవ మత ప్రచారా ర్థం రచనలు చేసిన తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషో త్తమ చౌదరి. అనేక క్రైస్తవ పద్య కృతులను, కీర్తనలను రచించి ఆంధ్ర క్రైస్తవ సార్వభౌముడు'గా ఖ్యాతి నొందారు. పురుషోత్తం చౌదరి (సెప్టెంబరు 5, 1803 – ఆగష్టు 23, 1890) తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు. తొలి తెలుగు క్రైస్తవ వాగ్గేయకారులు. సి.పి. బ్రౌన్, త్యాగరాజుకు సమకాలి కులు. తాను రాసిన కీర్తనలను స్వయంగా గానం చేస్తూ ప్రజా బాహుళ్యానికి అందించారు. శ్రీకాకుళం జిల్లా తెంబూరు (పాతపట్నం) శివారు మదనా పురం (తెంబూరు (పాతపట్నం) లో 1803, సెప్టెంబరు 5 న బెంగాళీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సుభద్రాదేవి, కూర్మా నాథ చౌదరి దంపతులకు జన్మించారు. తల్లి వీరి పూర్వీకులు పశ్చిమ బెంగాలు నుండి ఒరిస్సా ప్రాంతానికి వచ్చి స్థిరపడిన బెంగాల్ బ్రాహ్మణులు. తమ మతాచారాల ప్రకారం పురుషోత్తమ చౌదరికి ఏడు సంవత్సరాలప్పుడే ఉపనయన సంస్కారం జరిపి, గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. పురుషోత్తం చౌదరి బాల్యం నుండే మతనిష్ట కలిగి ఉండేవారు. నిరంతర విగ్రహారాధన, తీర్థ యాత్రలతో పాటు భుజాలపై వైష్ణవ మత సూచకాలైన శంఖు చక్రాల్ని కూడ కాల్పించు కొన్నారు. 1823 లో తన మేనమామ కుమార్తె యైన రాధామణి దేవిని వివాహం చేసికొన్నారు. సంస్కృతం, ఒరియా, తెలుగు భాషల్లో ప్రావీణ్యతను సంపాదించి, 20 సంవత్సరాలకే కవిత్వం రాయడం ఆరంభిం చారు. క్రైస్తవ్యాన్ని స్వీకరించక మునుపు చాలా హిందూ మత సంబంధిత భక్తి రచనల్ని చేశారు. ఆయన తన అన్న గారి పాఠశాలలో పనిచేస్తుండే వారు. అప్పుడే క్రైస్తవ్యం పట్ల ఆసక్తి కలిగి, దాని గురించి తెలుసు కోవాలనే తపనతో అన్వేషిం చడం మొదలు పెట్టారు. అదే సమయంలో ఆధునిక ప్రేషిత పితామహుడుగా పేరుగాంచిన విలియమ్ కేరీ తెలుగులో వ్రాసిన కరపత్రం ఒకటి పురుషోత్తంకు చేతికి అందింది. అది చదివిన పురుషోత్తంకు క్రీస్తు గురించి మరి యెక్కువగా తెలుసు కోవాలని పించింది. దైవ సంకల్పం ప్రకారం మిషనరీ హెలెన్ నాట్, విలియమ్ డాసన్ మొదలైన క్రైస్తవ ప్రముఖులతో పరిచయం కలిగటం, అప్పటికే రెవ. ప్రిచెట్ (1818) తెలుగు లో అనువదించిన నూతన నిబంధన తన చేతికందటంతో ఆయన ఆశ నెరవేరింది. పురుషోత్తం చౌదరి దాన్ని బాగా చదివారు. 1829 లో విశాఖ పట్నంలో క్రైస్తవ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. 1833 అక్టోబరు 6 వ తేదీన క్రీస్తుని అనుసరించాలని నిర్ణయించు కొన్నారు. 1833లో 'కులాచార పరీక్ష' అనే పత్రికను రాసి, కుల వ్యవస్థను ఖండించారు. 1833 అక్టోబరులో కటక్‌లో 'బాప్తిస్మం' తీసుకొని, క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. 18 రోజులు కాలినడకన పాటలు పాడు కుంటూ ప్రచారం చేస్తూ మద్రాసు వెళ్లారు. 1833 అక్టోబరు 6 వ తేదీన అదే రోజు తన తోటి క్రైస్తవులతో కలిసి ఆరాధిస్తూ..."మా యేసుక్రీస్తుని - మరుగు గల్గెనురా, నా యాత్మ ఘన రక్ష - నగము నెక్కెనురా"...అనే కీర్తనను పాడారు. అది తెలుగులో వెలువడిన మొట్టమొదటి క్రైస్తవ గీతం. పురుషోత్తం క్రైస్తవుడవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుండి ఎంతో వ్యతిరేక తను, మరెన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. కాని ఈ శోధనలన్నీ తనలో నిరాశను కలిగించడానికి బదులుగా తాను పొందిన రక్షణాను భవాన్ని ఇతరులకు ప్రకటించా లనే తృష్ణను పెంచాయి. 1836 ఏప్రిల్ 3 వ తేదీన ఆయన భార్య రాధామణి దేవి కూడా క్రైస్తవ్యాన్ని స్వీకరించారు. ఆ సంవత్సరమే చౌదరిని మిషనరీగా అభిషేకించారు. అనేక శ్రమలకు, తిరస్కారాలకు గురైనప్పటికీ, విశ్వాసంలో వెనుకడుగు వేయక, వేలకొలది మైళ్ళు కాలినడకను ప్రయాణిం చి, ఆంధ్ర దేశంలో అధికభాగం పర్యటిస్తూ విస్తృత సేవ చేసి, తెలుగు క్రైస్తవ సంఘ పితా మహుడయ్యారు. చౌదరి విరచిత ఆణిముత్యాల లాంటి పాటలన్నీ కేవలం భక్తిపూరిత మైనవే కాకుండా, సాహితీ సంపదతో తుల తూగు తుంటాయి. కేవలం కీర్తనల్ని మాత్రమే గాక " క్రైస్తవ నీతి ప్రకాశం, సత్య వేద సార సంగ్రహం, "కులాచార పరీక్ష" ఇత్యాది ఎన్నో గ్రంథాల్ని కూడా రచించారు. ఆయన రచనల్లో ఎక్కువగా విగ్రహారాధనని ఖండించారు. ఆయన వ్రాసిన ప్రతి పాట స్వీయ జీవితానుభవ లోతుల్లో నుండి పెల్లుబికినదే. అందుకే అవి ఈ నాటికీ తెలుగు క్రైస్తవ సాహిత్యంలో సజీవ సంకీర్తన లుగా నిలిచి పోయాయి. 1882 లో కనుచూపు పూర్తిగా మందగించిన సమయంలో తన కుమార్తెను పిలిపించుకొని, "సకలేంద్రియములారా - చాలు మీ పనిదీరె" అనే పాటను పాడి, ఆమెచే వ్రాయించారు. చివరకు 1890, ఆగష్టు 23 న తన 87 వ యేట ప్రభువుని చేరుకొన్నారు. చౌదరి కవి ఎన్నో కీర్తనలు రచించారు. పద్య కావ్యాల రచనలలో పద్య కృతులు ఐదు లభిస్తున్నాయి. వాటిలో రెండు శతకాలు - ఒకటి 'యేసు నాయక శతకము'బీ రెండవది 'యేసు క్రీస్తు ప్రభు శతకము'. ఇక, 'పంచ చామర పన్నములు' పంచ చామర ఛందస్సులో మకుట సహితంగా యెహోవాను దలతున్" అన్న కీర్తనను పొందు పరిచాడు కవి. సాగిన అర్థశతి. 'పంచ రత్నములు' ఐదు సీస పద్యాల సంకలనం. క్రైస్తవ నీతి ప్రకాశము, 'సత్యవేద సార సంగ్రహము' అనేవి పద్య కావ్యాలు, వీటిలో క్రీ.శ. 1845లో వెలువడిన 'యేసు నాయక శతకము' తెలుగు శతక వ్మాయంలో మొట్ట మొదటి క్రైస్తవ శతకం. ప్రస్తుతం చౌదరి రాసిన కీర్తన వినిపించని చర్చి, క్రైస్తవుల ఇళ్లు లేవు. 1933లో చౌదరి శతజయంతి ఉత్సవాలు ఆంధ్రా - ఒరిస్సాలో ఘనంగా నిర్వహించారు. పురుషోత్తమ చౌదరి స్వహస్తాలతో శ్రీకాకుళం చిన్న బజారులోని తెలుగు బాప్తిస్టు చర్చిని దాదాపు 150 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆయన భార్య శ్రీకాకుళంలోనే మరణించారు.

# వినాయక మండపాలు ఏర్పాటు చేసే వారికి ఆన్లైన్లో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి..

.. ఎస్ .హెచ్ .ఓ. ఎం.ప్రవల్లిక

**బూర్జ: ఆగస్టు 22బీ ప్రజా జ్యోతి** మండలంలో వినాయక మండపాలు ఏర్పాటు చేసే వారికి ఆన్లైన్లో అనుమతులు తీసుకోవాలని ఎస్.హెచ్, ఓ ,ఎం ప్రవళిక తెలిపారు. మండపాలు ఏర్పాటు అనుమతులు మంజూరు తీసుకునేందుకు పోలీస్ శాఖ సింగిల్ విండో విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని సబ్ ఇన్స్పెక్టర్ ప్రవళిక తెలిపారు.

**వినాయక చవితి ఉత్సవాలకు పెర్మిషన్ కొరకు అందరూ ఆన్లైన్ లో ఈ క్రింద చూపిన లింక్ లో వెళ్లి అప్లై చేయాలి**

**వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు బూర్జమండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గణేష్ ఉత్సవ కమిటీలకు, భక్తులకు ముఖ్య సూచనలు:**

1. గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే వారు ముందుగా కమిటీని ఏర్పాటు చేసుకొని బాధ్యత తీసుకోవాలి.. 2. పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. 3. వ్యక్తిగత స్థలాలలో విగ్రహాలు పెట్టేవారు యజమాని అనుమతి తీసుకోవాలి. 4. మండపాలు, విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు, ట్రాఫిక్‌కి ఎటువంటి ఆటంకం కలగరాదు. 5. మైకులు, సౌండ్ బాక్స్‌లకు డీఎస్పీ గారి అనుమతి తప్పనిసరి. డీజే లకు అనుమతి లేదు. 6. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు జరపరాదు. 7. హుండీలు, విలువైన వస్తువులు ఉంచినట్లయితే పూర్తి బాధ్యత కమిటీదే. 8. విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని, షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. 9. ఇతర మతాల వారికి, ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా చూడాలి. 10. విభేదాలు రాకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. 11. సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, ఇతర అనుచిత కార్యక్రమాలు జరగరాదు. ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. 12. ఎవరినీ బలవంతంగా చందాలు అడగరాదు. బలవంతపు వసూళ్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాము. 13. భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలి. 14. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. 15. నిమజ్జన ఊరేగింపుల సమయంలో మద్యం సేవించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించడం అస్సలు అనుమతించబడదు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. 16. ఊరేగింపు తేదీలు, కార్యక్రమ వివరాలు ముందుగానే పోలీసులకు తెలియజేయాలి.



వాహనాల డ్రైవర్ల ఆధార్ కాపీలు, వివరాలు ఇవ్వాలి. 17. మండపాల ఏర్పాటు వివరాలు, నిబంధనలు పాటిస్తామన్న అప్లికేషన్ ఫారం ని పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలి. పై సూచనలు పాటించడం ద్వారా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా, సాఫీగా, భక్తిశ్రద్ధలతో జరుగుతాయని పోలీస్ వారి తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుంది,

# ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద చమర్తికి ఘన స్వాగతం పలికిన టిడిపి నేతలు







**సిద్దవటం ఆగస్టు 22** రాజంపేట నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును ప్రకటించడంపై ఆయనకు సిద్ధవటం మండలం కడప –బద్వేల్ రహదారి సిద్ధవటం వద్ద శుక్రవారం రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, కు ప్పాల వెంకటసుబ్బయ్య, రాజనాయుడు, చెంచయ్య నాయుడు, రాజశేఖర్ యాదవ్, సుబ్బారెడ్డి, మల్లు వెంకటసుబ్బారెడ్డి, జింక శివ,ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ బొడ్డే లక్ష్మీనారాయణ, బొడ్డే వెంకటరమణ నాయుడు ఆధ్వర్యంలో పూలమాలలతో మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నేత ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ బొడ్డే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఆయన చేసిన సేవలును అధిష్టానం గుర్తించి అసెంబ్లీ ఇన్చార్జిగా ప్రకటించడం ఆనంద దాయకమన్నారు ఆయన ప్రజలకు చేసిన సేవలు ప్రభుత్వం గుర్తించిందని ఆయనకు ఇన్చార్జిగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి ఒక్కటి అమలు చేసి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించాలని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జగన్మోహన్ రాజు నాయకత్వంలో అన్ని మండలాల్లో టిడిపి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొటికే రాజగోపాల్ నాయుడు,గురిగించకుంట శివకుమార్ నాయుడు,కదిరి నరసింహులు నాయుడు,ఆనంద్ కుమార్ నాయుడు, ఆర్.కదిరయ్య,సతీష్ వెంకటసుబ్బయ్య, డీలర్ ఓబులేసు, అంజి, ఆర్ నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ అవార్డు అందుకున్న డి.ఎస్.పి శ్రీనివాసులను సన్మానించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామి దాస్ మాదిగ

**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** పోలీస్ డిపార్ట్మెంట్ నందు గుంతకల్లు సబ్ డివిజనల్ పరిధిలోని ప్రజలకు ఉత్తమ సేవలందించిన గుంతకల్లు డిఎస్పి ఏ. శ్రీనివాసులు కి రాష్ట్ర ప్రభుత్వం 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో డి.ఎస్.పి శ్రీనివాసులు కు శాలువా, పూలమాల వేసి ఘనంగా సన్మాని,భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ అవార్డులు సాధించా లని ఆకాంక్షించారు .మరియు సామాన్య ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు పేదలకు షెడ్యూల్డ్ కులమునకు చెందిన వారికిని బాధితుల పక్షాన అండగా నిలవాలని డి.ఎస్.పి. ఏ శ్రీనివాసులు ని కోరడం జరిగింది.ఆయన సానుకూ లంగా స్పందిస్తూ ఎల్లవేళల బాధిత ప్రజలకు,ఫిర్యాదుదా రులకు,సామాన్య ప్రజలకు అందరికీ కూడా అందుబాటు లో ఉండే విధంగా పోలీస్ వారి సేవలు కొనసాగిస్తామని తెలిపినారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జయరాం మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వెంకటం పల్లి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు పక్కీరప్ప మాదిగ, కరెంటు గోవింద మాదిగ,వినోద్ కుమార్ మాదిగ, రాంబాబు మాదిగ,వీరాంజనేయులు మాదిగ, ఆంటోనీలతో పాటు ఎమ్మార్పీఎస్ మహిళ కమిటీ గుంతకల్లు పట్టణ



అధ్యక్షురా లు తలారి శిరీష మాదిగ, జాయింట్ సెక్రెటరీ జయలక్ష్మి మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు...

**పాతపట్నం ఆగస్టు 22 ప్రజా జ్యోతి న్యూస్** నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామకృష్ణ కి ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు .జిల్లా అధ్యక్షులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషిచేయ్యాలని,రైతులు పండించిన వాణిజ్య పంటలకు స్థానికం గానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి మార్కెట్ యార్డ్ అభివృద్ధి చెందే విధంగా కృషి చెయ్యాలని చూసించారు. ఈ భేటీలో పాతపట్నం నియోజకవర్గం 5 మండలాల బీజేపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి,జిల్లా కార్యదర్సులు పనుకు సూర్యనారాయణ, కాపలా దమయంతి, పూర్వ ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి,పూర్వ జిల్లా కార్యదర్శి వలు రౌతుప్రసాద్ కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, హిరమండలం మండల అధ్యక్షులు రెళ్ల ఢిల్లీశ్వరరావు, ఎల్.ఎన్.పేట మండల అధ్యక్షులు మహంతి రవి, పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహామూర్తి ,పాతపట్నం మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు , దారపు గోవింద్, హిరమండలం ప్రధాన కార్యదర్శి తిరుపతి, చల్లా ఈశ్వర్,



పడాల తిరుపతిరావు, పైల భాస్కరరావు మాజీ విద్యాశాఖ అధికారి శ్రీధర్ , తిరుపతి, జనసేన నాయకులు మామిడి బాబ్జి ఉన్నారు.

## పాతపట్నం బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన గురు కులాల సమన్వయ అధికారి జి గ్రేస్..





**పాతపట్నం ఆగస్టు 22 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను శ్రీకాకుళం జిల్లా గురుకుల సమన్వయ అధికారి జి గ్రేస్ శుక్రవారం సందర్శించారు. పలు క్లాసులను ఉపాధ్యాయులు విద్యార్థులకు చెబుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. పద్మావతి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి,అటవీ అధికారులపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలివిన పాతపట్నం ఫారెస్ట్ సిబ్బంది.



**పాతపట్నం ఆగస్టు 22 ప్రజా జ్యోతి న్యూస్** 19/08/25 మంగళవారం నాడు రాత్రి శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ వద్ద శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, అతని అనుచరులు విచక్షణా రహితంగా అతి క్రూరంగా విధుల లో ఉన్న అటవీ అధికారుల పై దాడి చేసినందుకు గాను శ్రీకాకుళం జిల్లా పాతపట్నం రేంజ్ అటవీ సిబ్బంది ఈ దినమున సదరు శాసనసభ్యులు, అతని అనుచరుల పై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సదరు దాడిని నిరశిస్తూ యూనిఫాం నకు నల్ల బ్యాడ్జీ లను ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలియచేసారు.

## కళాకారులకు మౌలిక వసతులు కల్పించాలంటూ టీటీడీ, డిపిఓ ప్రశాంతికి వినతి పత్రం అందజేసిన కళాకారుల సంఘం అధ్యక్షుడు



**ఒంటిమిట్ట ఆగస్టు 22** ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో భజన కళాకారులకు అన్ని మౌలిక వసతులను కల్పించాలని అలాగే కళాకారులకు బస్సు చార్జీలు చెల్లించాలని బస చేసేందుకు రూము ఏర్పాటు చేయాలని శుక్రవారం మధ్యాహ్నం ఒంటిమిట్ట దేవస్థానం టీటీడీ, డిపిఓ ప్రశాంతి కి కడప అన్నమయ్య జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబశివ వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా కళాకారుల సంఘం అధ్యక్షుడు సాంబశివ మాట్లాడుతూ టిటిడి డిపిఓ ప్రశాంతి మేడం సానుకూలంగా స్పందించారని వినతి పత్రంలో వ్రాసిన అంశాలను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు ఈ విషయంపై తాము కూడా సంతృప్తి చెందామని భక్తి భావం దైవచింతనతో కలలను మరుగు పడకుండా వాటికి ప్రాణం పోస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు వెంకటసుబ్బయ్య, నాగయ్య, యానాదయ్య పాల్గొన్నారు

## టైలరింగ్ సెంటర్ ను జిల్లా బీసీ కార్పొరేషన్ కో -ఆర్డినేటర్ తో పాటు విజిట్ చేసిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..



**కొత్తూరు ఆగస్టు 22 ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలం లో ఇటీవల ఏర్పాటు చేసిన టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ బిసి కార్పొరేషన్ కోఆర్డినేటర్ మెట్ట చంద్రశేఖర్ తో పాటు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పర్యవేక్షించారు. ఈ సెంటర్ లో సమావేశంలో మాట్లాడుతూ మొదటి బ్యాచ్ పూర్తి అయ్యిందని తర్వాత బ్యాచ్ ఎప్పుడు ప్రారంభిస్తారని జిల్లా బిసి కోఆర్డినేటర్ ని లోతుగడ్డ తులసి వరప్రసాదరావు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుతం ట్రైనింగ్ పూర్తి అయిన బ్యాచ్ కి కుట్టు మిషన్లు ఎప్పుడూ ఇస్తారో ఆరా తెస్తారు. టైలరింగ్ తో పాటు మగ్గం వర్క్ వంటివి వాటిలో మహిళలకు ఉపయోగకరమైన రంగాల్లో ట్రైనింగ్ ఇప్పించవలసిందిగా కోరారు. ఇదే విధంగా తమరు మా మండల అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.

# కొత్తూరు లో విద్యుత్ సమస్యలపై వినతి పత్రం అందించారు

ఏపీ జెన్కో ఎండీ చక్రధరరావు (ఐఎఎస్) ను మర్యాద పూర్వకంగా కలిసి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..



**కొత్తూరు ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరులో ఎలక్ట్రికల్ ఏపీ జెన్కో ఎండీ చక్రధరరావు ఐఎఎస్ ను మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గారుమర్యాద పూర్వకంగా కలిసి ఆయనతో మాట్లాడుతూ మా శ్రీకాకుళం జిల్లా డెవలప్మెంట్ కొరకు మరియు మా పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఈ ప్రాంతంలో ధర్మల్ విద్యుత్ ప్రాజెక్టు స్థాపించడానికి కృషి చేయండి.32000 వేల కోట్ల ప్రాజెక్టు కు అవసరమైన 2000ఎకరాలు చూపిస్తామని చెప్పడం జరిగింది.నిరుపేద జిల్లా అయిన శ్రీకాకుళం జిల్లా లో నిరుపేద నియోజకవర్గం అయిన పాతపట్నం నియోజకవర్గంలో యువత కి ఉద్యోగ కల్పన, అలాగే నియోజకవర్గం ప్రజలకు ఉపాధి కల్పన జరుగుతుందని కావున మా జిల్లా ప్రజల తరపున మా నియోజకవర్గం ప్రజల తరపున విన్నవిస్తున్నామని అలాగే తమరు కూడా ఈ ప్రాజెక్టు కోరకు కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా కొత్తూరు మండలంలోని మాసింగి గ్రామంలో 2023 లో శంకుస్థాపన అయినటువంటి ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ 132/33కేవీ ఈరోజు వరకు కూడా వర్క్ పూర్తి అవ్వలేదు. కావున తమరు వెంటనే నిధులు మంజూరు చేసి, వర్క్ ఔట్ చేసి 132/33కేవీ కొత్తూరు లో అతి తొందర్లోనే పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సబ్ స్టేషన్ వలన పాతపట్నం నియోజకవర్గం మొత్తానికి విద్యుత్ ఏ అంతరాయం లేకుండా మారుమూల గిరిజన గ్రామాలకు కూడా నిరంతరం సరఫరా అవుతుందని తెలుపుతూ విన్నవించారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 25న జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఎస్.ఎఫ్.ఐ. జిల్లా. ప్రధాన. కార్యదర్శి వీరపోగు రవి

**బద్వేల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కడప నగరంలోని స్థానిక బాలుర ఎస్సి హాస్టల్ నందు ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ.. ఆగస్టు 25న విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే ఆగస్టు 25 జరగనున్న ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా కడప కలెక్టర్ ఆఫీస్ వరకు జరగనున్న భారీ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని





అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు చారీ, నగర ఉపాధ్యక్షులు శ్రీను, అఖిలేష్, నగర నాయకులు, నవీన్, మనోహర్, నారాయణ, రంగ స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ వ్యాప్తంగా భారీ విస్తరణలో భాగంగా 50వ షోరూమ్ ప్రారంభించిన ఒబెన్ ఎలక్ట్రిక్

**విశాఖపట్నంలో 50వ షోరూమ్ ప్రారంభించిన ఒబెన్ ఎలక్ట్రిక్. దేశవ్యాప్తంగా 15రాష్ట్రాలలోని 37 నగరాలలో ఉనికి.**

**ఒబెన్ రోర్ కొత్తగా లాంఛ్ చేసిన రోర్ సిగ్మాకు లభిస్తున్న భారీ డిమాండ్ దేశవ్యాప్తంగా కంపెనీ వేగవంతమైన విస్తరణకు కీలక శక్తిగా నిలుస్తోంది.**






**గుంటూరు, ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి న్యూస్** 2025: ఆధారిత స్వదేశీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీ సంస్థ అయిన ఒబెన్ ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో తన 50వ షోరూమ్ మరియు సర్వీస్ సెంటర్ను ప్రారంభించడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 150 షోరూమ్లు మరియు సర్వీస్ సెంటర్లను దాటాలనే సంస్థ యొక్క ప్రతిష్టాత్మక దృష్టిని ఈ విస్తరణ నొక్కి చెబుతుంది. ఈ సంస్థ ఇటీవల విశాఖపట్నం మరియు గుంటూరు (ఆంధ్రప్రదేశ్), రాంచీ (జార?ండ్), జబల్పూర్ (మధ్యప్రదేశ్), అలీఘర్ మరియు ఉన్నావ్ (ఉత్తరప్రదేశ్) మరియు పాలక్కాడ్ (కేరళ)లలో 15 రాష్ట్రాలు మరియు 37 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకుంది. ఆధునిక భారతీయ రైడర్ల కోసం రూపొందించిన ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క తదుపరి తరం కమ్యూటర్ మోటార్ సైకిల్ అయిన రోర్ మరియు కొత్తగా ప్రారంభించిన రోర్ సిగ్మా కోసం బలమైన మార్కెట్ డిమాండ్ కారణంగా ఈ వేగవంతమైన విస్తరణ ముందుకు సాగుతోంది. రోర్ సిగ్మా, రోర్ విజయంపై ఆధారపడి, రోజువారీ ప్రయాణానికి మెరుగైన పనితీరు, అధునాతన సాంకేతికత మరియు ఎక్కువ ఆచరణాత్మకతను అందిస్తుంది, ఇది ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క దేశవ్యాప్త పాదముద్రకు కీలకమైన వృద్ధి డ్రైవర్గా నిలిచింది. ఈ మైలురాయి గురించి మాట్లాడుతూ, ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు మరియు శ్రీమతి మధుమితా అగ్రవాల్ మాట్లాడుతూ, "మా 50వ డీలర్షిప్ భారతదేశం అంతటా ఎలక్ట్రిక్ మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావాలనే ఒబెన్ ఎలక్ట్రిక్ దృష్టి వైపు బలమైన అడుగు. ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛమైన చలనశీలతను పెంపొందించడంపై దృష్టి సారించి, మాకు ఒక ముఖ్యమైన మార్కెట్, మరియు మా కొత్త విశాఖపట్నం షోరూమ్ తో ఈ పురోగతికి తోడ్పడటం గర్వంగా ఉంది. అంతర్గత తయారీ, అధిక-పనితీరు ఉత్పత్తులు మరియు కస్టమర్ అనుభవంపై లోతైన దృష్టితో, భారతదేశంలో మరియు వెలుపల ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ యాజమాన్యం కోసం కొత్త బెంచ్మార్కర్లను ఏర్పాటు చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము." అన్నారు. అధిక-పనితీరు గల బ్యాటరీలు, మోటార్లు, ఛార్జర్లు మరియు వాహన నియంత్రణ యూనిట్లతో సహా అన్ని క్లిష్టమైన భాగాలను పూర్తిగా నిలువుగా అనుసంధానించి, రూపకల్పన చేసి, దేశీయంగా తయారు చేసే అతికొద్ది భారతీయ కంపెనీలలో ఒబెన్ ఎలక్ట్రిక్ ఒకటి. ఈ సామర్థ్యం భారతదేశం యొక్క విభిన్న రైడింగ్ పరిస్థితులకు అనుగుణంగా స్థిరమైన నాణ్యత, మన్నిక మరియు పనితీరును నిర్ధారిస్తుంది. విశాఖపట్నం షోరూమ్ ప్రారంభంతో, ఒబెన్ ఎలక్ట్రిక్ ఈ ఆర్థిక సంవత్సరం నాటికి 150ం అవుట్లెట్లబలమైన జాతీయ నెట్వర్క్ను నిర్మించాలనే తన లక్ష్యానికి దగ్గరగా వెళ్ళుతోంది, ప్రతి షోరూమ్కు అంకితమైన సేవా కేంద్రాలు మరియు బలమైన కస్టమర్ మద్దతు ఉంటుంది. గణేష్ చతుర్థి పండుగ నెలను జరుపుకోవడానికి, ఒబెన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను కొనుగోలు చేసే వినియోగదారులకు ఖచ్చితంగా బంగారు నాణెం లభిస్తుంది, ఈ ఆఫర్ 15 సెప్టెంబర్ 2025 వరకు చెల్లుతుంది.

# చిరంజీవి.జన్మదిన సందర్భంగా అభిమానుల సంబరాలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పద్మభూషణ్ సినీ చరిత్ర రారాజు కష్టాన్ని నమ్ముకుని అభిమాన గుండెల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో చిరంజీవి అభిమానులు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం లో పూజలు చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం అభిమానులు మాట్లాడుతూ సినీ చరిత్రలో ఎవరి అండ దండా లేకున్నా కేవలం కష్టాన్ని నమ్ముకుని అందరి హృదయాల్లో చిరంజీవిలా ఎదుగుతూ ఆరు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు అభిమానులు సంపాదించుకున్న ఏకైక నటుడు మెగాస్టార్ చిరంజీవి సినీరంగంలో గతంలో చేయూతనిచ్చేవారు లేక కొంతమందికే సినీ లోకం పరిమితమైనది మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలోకి ప్రవేశించిన తర్వాత ఎంతోమందికి చేయూతనిస్తూ అందరికీ న్యాయం చేస్తూ సినీ చరిత్ర రారాజుల భరించారు గతంలో ఒక పార్టీ చిరంజీవిని చీకొట్టి చులకనగా చూసినందుకు ఈరోజు ఆ నాయకుడుకు ప్రజలు ఎలా చేయకుంటారో అందరికీ తెలుసు ఏది ఏమైనా కొంతమందికి పదవులు వస్తుంటాయి పోతుంటాయి ఎప్పటికీ మెగాస్టార్ అనే పదవి ఎవరూ సొంతం చేసుకోలేరని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్,రవి, కరూర్ జగదీష్ ,షేక్షా, వడ్డే రాము, లాలు స్వామి సూర్య, కొండాపురం రవి, సిద్ధా, సురేంద్ర, సాయి, రామంజి, దస్తగిరి అబ్దుల్ ఆటో సిద్ధ కాజా జమీర్, షాషావలి,రాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు

## విజయవంతం గా ముగిసిన మెగా జాబ్ మేళా






**బద్వేల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ (అటానమస్) కళాశాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేడు జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతం అయ్యిందని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ తెలియజేశారు. ఈ జాబ్ మేళా లో అపోలో, డా"రెడ్డీస్ గ్రో ఇవి, హెట్రో డ్రగ్ లిమిటెడ్, గ్రీన్ టెక్ లాంటి 16 కంపెనీల లో ఉద్యోగ అవకాశాలు కల్పించాయని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో 264 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో 116 మంది ఈ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ పి. శ్రీనివాసుల రెడ్డి , ఏ. పి. ఎస్. ఎస్. డి. సి., సీడాప్ టీం లు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు, పాల్గొనారు

## ప్రతీ ఒక్కరైతు క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి

– క్రాప్ లోన్ రెన్యువల్ చేసిన రైతులందరూ ఈ నెలాఖరులోగా కార్యాలయాన్ని సంప్రదించాలి

– పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వందాన మురళీ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు పి. ఏ.సి.ఎస్ లో క్రాప్ ఇన్సూరెన్స్ చేసిన ప్రతీ రైతు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ( పి.ఎం.ఎఫ్.బి.వై ) క్రింద ఒక ఎకరానికి క్రాప్ ఇన్సూరెన్స్ నిమిత్తం రూ. 160 చెల్లించాలని పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వందాన మురళీ పత్రికా ప్రకటన లో తెలిపారు. ఇన్సూరెన్స్ చెల్లింపు రుసుము తో పాటు వన్ బి ,ఆధార్ కార్డు , ఫోన్ నెంబర్ తో పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు ను సంప్రదించాలని తెలియజేశారు . ఈ నెలాఖరులోగా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాల్సింది గా సూచించారు. ఈ అంశంపై ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆమదాలవలస లో నాలుగు మండలాల పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు ,సి.ఈ. ఓ,డైరెక్టర్ల తో కలిసి సమావేశం నిర్వహించారని పి. ఏ.సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపినాయుడు తెలిపారు. ప్రతీ ఇక్క రైతు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు..పంట నష్ట సమయంలో క్రాప్ ఇన్సూరెన్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కింజరాపు వెంకట రమణ,దుంపల సత్యం,సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల మండల అధ్యక్షునిగా గా ఏకగ్రీవంగా ఎన్నికైన మండ్ల రామాంజనేయులు

అధ్యక్షున్ని సన్మానించిన తాసిల్దార్ క్రాంతి కుమార్



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం లో ఉన్న వివిధ గ్రామాలలో రేషన్ షాపులు నడుపుతున్నటువంటి డీలర్లు అందరూ కలిసి సమస్యలను అధికారులకు తెలియజేయడానికి, సమస్యల పైన అందరూ కలిసి నిర్ణయాలు తీసుకోవడానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన రేషన్ డీలర్లు అందరూ కలసి ఏకగ్రీవంగా అగ్రహారం డీలర్ అయినటువంటి మండ్ల రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షునిగా పి సుబ్బయ్య, సెక్రటరీగా అన్వర్ ను ఎన్నుకున్నారు అధ్యక్షునిగా ఎన్నుకోబడినటువంటి మండల రామాంజనేయులను డీలర్లు అందరి సమక్షంలో తాసిల్దార్ క్రాంతి కుమార్ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి ముప్పాల నరసింహారాజు, మోటుపల్లి శివకుమార్, ఆంజనేయ నాయుడు,వెంకన్న నాగరాజు,ఓబులేసు, అమీర్ బాబు శ్రీనివాసులు రెడ్డి,పి సుబ్బయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి,ఆగస్టు22, ప్రజాజ్యోతి న్యూస్** పద్మభూషణ్ మెగాస్టార్ మెగా స్టార్ చిరంజీవి 70 వ జన్మది నాన్ని మండల టిడిపి అధ్యక్షు లు కాపునాయకులు నామన. పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. చలనచిత్ర పరిశ్రమంలో ఎవరి సపోర్టు లేకుండా అంచ లంచలుగా ఎదిగి అనేక భాషల లో నటించి తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అగ్రగామిగా నిలిచా రని అంతే కాకుండా చిరంజీవి చారిటబు ల్ ట్రస్ట్ , చిరంజీవి బ్లడ్ బ్యాంక్, చిరంజీవి ఐ బ్యాంకులు ద్వారా అనేకమంది కి సేవలందిస్తున్నారని.సినీ పరిశ్రమలోనే కాకుండా ప్రజా సేవలోను తనదైన ముద్ర వేసు కున్న ఆయన జీవితం ఎంతో మందికి యువతకి స్ఫూర్తిదా యకం అని అన్నారు.ఈ కార్య క్రమంలోజడ్డు.శ్రీనివాస్,దూడల.నాగు, గుండు బోగుల. ప్రసాద్, గోలి. మణికం ఠ, బండారు. అంజి,జొన్నల.బాలాజీ,గోలి.గౌరీశంకర్ ,మల్లిడి శ్రీనివాస్, మెగా అభిమానులు పాల్గొన్నారు


# దళిత హక్కులను కాలరాస్తున్న ప్రిన్సిపాల్ సౌమ్య

- తప్పుడు ఆరోపణలతో ఎమ్మెల్యేను హింసించడం తగదు
- సౌమ్య వ్యవహార శైలి దళిత వర్గానికే కళంకం
- దళితులకు గౌరవం ఇచ్చే ఏకైక నాయకుడు కూన రవికుమార్
- ఆయనపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదు
- ఘటన వెనుక ఎవరున్నా రోడ్డుకు లాగుతాం
- వైసీపీ నేతలు ఫోటోలను మార్ఫింగ్ చేసి తప్పుడు కథనాలను సృష్టించడం మానుకోవాలి
- రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బోనిల అప్పారావు ,బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు,సీనియర్ దళిత నాయకులు సాకేటి



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** దళితులను గౌరవించే ఏకైక ఎమ్మెల్యే కూన రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ,కేజీబీవి ప్రిన్సిపాల్ సౌమ్య దళిత హక్కులను దుర్వినియోగం చేయడం మానుకోవాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ బోనిల అప్పారావు ,బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు,నిల్వ దళిత ఐక్య వేదిక అధ్యక్షులు సాకేటి నాగరాజు అన్నారు.ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పై పొందూరు మండలం లోలుగు కేజీబీవి ప్రిన్సిపాల్ సౌమ్య చేస్తున్న ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్యే పై ఆమె చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవన్నారు. వాస్తవానికి క్రిస్టియన్ మతం మార్చుకున్న సౌమ్యకు దళిత అనే పదం వాడే హక్కు లేదని ,సౌమ్యకు ఎస్సీ ,ఎస్టీ చట్టాలే వర్తించవని స్పష్టం చేశారు. అంబేద్కర్ భావజాలమున్న రవికుమార్ దళితులను గౌరవించే వ్యక్తే గాని అవమానించే వ్యక్తి కాదన్నారు. నియోజకవర్గం లో ఆయన దళితులపై ఎప్పుడూ ఎటువంటి అరాచకాలు , దౌర్జన్యాలు గాని చేయలేదన్నారు. పొందూరు మండలంలో దళితుల సమస్యలు పరిష్కరించడంలో ఆయనకు అంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లాలో గిరిజనుల స్థితిగతుల పైన అసెంబ్లీ లో మాట్లాడిన ఏకైక నాయకుడు ఆయనే అన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ సౌమ్య కేజీబీవి పాఠశాలలో విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు ,ఎస్.ఎం.సి చైర్మెన్ ల పిర్యాదు మేరకు ఎమ్మెల్యే విచారణ జరిపించాలని ఆదేశించారని, అదే అదునుగా గా తీసుకుని ఆయనపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. తల్లిదండ్రుల పిర్యాదు మేరకు ఉన్నత అధికారులతో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే రవికుమార్ ను బాధ్యులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యార్థులపట్ల కఠినంగా ప్రవర్తించడం ,పిల్లలకు పెట్టాల్సిన భోజన సామాగ్రిని అమ్ముకోవడం ,మెరిట్ విద్యార్థులకు కేటాయించిన సీట్లను అమ్ముకోవడం వంటి అభియోగాలు నిర్ధారణ కావడంతో కలెక్టర్ బదిలీ చేస్తే ఈ విషయంపై దళిత కార్డును వినియోగించుకుని,మహిళా అనే సింపతిని వాడుకుని ఎమ్మెల్యే కూన రవికుమాయ్ పై కక్ష పూరితంగా ప్రవర్తించడం సరికాదన్నారు. మానవతా విలువలు కలిగి సమాజంలో గౌరవం కలిగి వ్యక్తి అయినను ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేసి మానసికంగా , శారీరకంగా హింసించడం తగదని తెలిపారు. వైసిపి నాయకులు ఇదే అవకాశం గా తీసుకుని ఎమ్మెల్యే మహిళలతో తీసుకున్న ఫోటోలను మార్ఫింగ్ చేసి తప్పుడు కథనాలు సృష్టించడం మానుకోవాలన్నారు. రాష్ట్ర క్యాబినెట్ కూర్పు లో మంత్రి రేసులో ముందున్న రవికుమార్ పై కుట్రకు కొంతమంది సౌమ్యను పావుగా వాడుకుని మంత్రి పదవిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కుట్ర వెనుక ఉన్నది ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని రోడ్డుకు లాగుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమిలి రాజేష్ ,మాజీ ఎంపీటీసీ ప్రతినిధి చందక ఆదినారాయణ ,బంటు రామారావు ,ఎం నాగరాజు ,డి రాము , కె రవికుమార్ ,రమణ ,కుప్పిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని జిల్లా పర్యటన విజయవంతం చెయ్యాలి.



బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి పిలుపు. పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రాము ఆగస్టు 22. రాష్ట్ర బిజెపి చేపట్టిన సారధ్యం కార్యక్రమం లో భాగంగా సెప్టెంబర్ నెల 2 న తేదీన పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ జిల్లా పర్యటన ను విజయవంతం చెయ్యాల నీ జిల్లా బిజెపి ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి పిలుపునిచ్చారు. పాలకొల్లులోని మందుల వర్తక సంఘ భవనం వద్ద శుక్రవారం జరిగిన బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశంలోముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి, పాల్గొని మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుల పర్యటన జిల్లాలో ఎక్కడెక్కడ ఉంటుందో త్వరలో తెలియచేస్తామని ఇందుకు పార్టీ శ్రేణులు సమాయత్తమై ఉండాలని ఆమె సూచించారు. పాలకొల్లు నియోజకవర్గ బిజెపి ఇన్ చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట గంగరాజు, పట్టణ ఇన్ చార్జి పులపర్తి వెంకటేశ్వర రావులు సమావేశం లో పాల్గొని పట్టణం లో బీజేపీ ని మరింత పటిష్టత చెయ్యాలని సూచించారు. పాలకొల్లు పట్టణ బిజెపి నూతన కమిటీకి అధ్యక్షునిగా కొల్లి కొండ ప్రసాద్ ఉపాధ్యక్షులు గా కొణిజేటి గుప్తా,బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి, పోలిశెట్టి నాగేశ్వరరావు ,పసుపులేటి నందబాబు, నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శులగా చెరుకూరి శ్రీనివాస్ ,మల్లవోలు సురేష్, కార్యదర్శులుగా లుగా చందాని లక్ష్మీనారాయణ,ఇనుకొండ శేషాద్రి,పాటపత్రి గోపాలకృష్ణంరాజు, శ్యామల గౌరీ ,ట్రెజరర్ గా బైలా శ్రీధర్ ల కార్యవర్గ సభ్యులు గా జోగి సింహాచలం, బూరా కిషోర్, గోటేటి రామాంజనేయులు, పడవల ఉమాశ్రీనివాస్, దూడే హరనాథ్, ముద్దాల సోమేశ్వరరావు ,కోటారి ఎవాన్, పితాని సత్యనారాయణ ,బెల్లంకొండ నరసింహారావు ,కే వి ఎస్ పవన్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా నూతన కమిటీని ఈ సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షురాలు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జక్కంపూడి కుమార్, అల్లూరి పద్మావర్మ,గవర పవన్ నాయుడు ,వేరుకొండ దుర్గాప్రసాద్,అడ్డల మూర్తి,బొక్కా నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# వి-శాఖ స్టీల్ ఆంధ్రుల హక్కు

- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు దశలవారీగా విశాఖ స్టీల్ ను ప్రవేటీకరణ చేయడం దుర్మార్గం
- ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కింది
- కేంద్ర మంత్రిగా ఉన్న రామ్మోహన్ నాయుడు ఏం చేస్తున్నారు
- ఆంధ్రుల కోసం పోరాటం చేసే బాధ్యత మీకు లేదా ?
- కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- తక్షణమే ప్రవేటీకరణ రద్దు చేయాలి
- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఎందరో మహానుభావులు విశాఖ స్టీల్ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ దానిని దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ విషయంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఖండిస్తూ శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస లో తన స్వగృహం వద్ద మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ఒకే రోజు 32 విభాగాలని ఈవోఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రతి విభాగాన్ని విడదీసి ప్రైవేటీకరణకి అప్పగించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అందులో భాగంగా ఆర్.హెచ్.ఎంపి, ఆరం.హెచ్.పి మొదలైన విభాగాలని ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఎంపీ రామ్మోహన్ నాయుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీతో స్టీల్ ప్లాంట్ విషయాన్ని చర్చించి , ప్రైవేటీకరణ మీరు ఎందుకు ఆపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచి ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న రామ్మోహన్ నాయుడు ఆంధ్రుల కోసం ఆంధ్రుల హక్కు కోసం పోరాటం చేయలేరా అని విమర్శించారు.ఇప్పటికే 1500 మంది కి పైగా కార్మికులు బయటపడ్డారని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పరిపాలిస్తున్నారా గాడిదలు కాస్తున్నారని మండిపడ్డారు.తక్షణమే ప్రైవేటీకరణ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.


# నాటు సారా తయారు చేయడం మానండి

గిరిజనులకు ఉపాధి కల్పిస్తాం
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ రామకృష్ణారెడ్డి



**ప్రజా జ్యోతి తుగ్గలి** గిరిజనలు నాటు సారా తయారు చేయడం మానండి మీకు జీవనోపాధి కోసం ఉపాధి కల్పిస్తామని కర్నూలు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోల్లపాడు తండాలో నాటసార తయారు చేయవద్దు అంటూ గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం మానుకొని తమ పిల్లలను చదివించుకోవాలని ఆయన తెలిపారు. అందుకు ఉపాధి కల్పించేందుకు జిల్లా అధికారులతో మాట్లాడి మీకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తామని తెలిపారు. అయితే నాటు సారా తయారు చేయడం మానుకోకపోతే పోలీసులు నాటు సారా తయారు చేసే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరమైతే బెల్లం సరఫరా చేసే వారిపై పీడీ యాక్ట్ కేసులు కూడా పెట్టి జిల్లా నుండి బహిష్కరించే విధంగా ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతామని ఆయన తెలిపారు. అలాగే రోళ్ళపాడు తండాలో వివిధ కేసుల్లో ఉన్న వారు కోర్టుకు హాజరై తమ కేసులను త్వరగా కోర్టులో పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ స్వర్ణలత, జొన్నగిరి ఎస్సై ఎన్. సి మల్లికార్జున, ఎక్సైజ్ ఎస్సైలు రాజేష్, తేజస్, ఎక్సైజ్ పోలీసులు, సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి ప్రభుత్వ వైద్య అధికారినిగా డాక్టర్ ..కే. రోజా రమణి..




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని గా డాక్టర్. కె రోజా రమణి. శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇంచార్జ్ వైద్య అధికారితో సేవలు చేస్తూ ఉండేవారు. ఉన్నతాధికారుల. ప్రభుత్వం నియమించడంతో డాక్టర్. కే రోజా రమణి. తుగ్గలి వైద్యాధికారిని గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా హాస్పిటల్ కి వచ్చి వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు

- కంచి కామాక్షి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న కంచి కామాక్షి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రధాన అర్చకులు గన్నవరపు నాగు కామాక్షి అమ్మవారికి వేకువ జామున వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణం వద్ద వేద మంత్రోర్చనల మధ్య కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ మాసం లో వచ్చే ఆఖరి శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓం శ్రీ మాత్రే నమః అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

## తుగ్గలి ఆర్ఎస్కేలు పరిశీలించిన మండల తాసిల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారి



**ప్రజా జ్యోతి తుగ్గలి** శుక్రవారం మండల తహసిల్దార్ గారు మరియు మండల వ్యవసాయ అధికారి తుగ్గలి ఆర్ఎస్కేలు సందర్శించారు ఇంతవరకు వచ్చిన ఎరువులు రైతుల వివరాలు డిబిరి వివరాలను పరిశీలించారు తాసిల్దార్ మాట్లాడుతూ పొలమును బట్టి యూరియాను ఇవ్వవలసిందిగా సూచించడమైనది అలాగే వ్యవసాయ అధికారి తో మాట్లాడుతూ మండలంలో ఐదు రైతు భరోసా కేంద్రాలులలో యూరియా అందుబాటులో ఉందని తెలియజేశారు అలాగే ప్రతి ఒక్కరు నాను యూరియాను అలవాటు చేసుకోవాలని తెలిపారు ప్రతి ఆర్బిఐ నందు నానో యూనియన్ అందుబాటులో ఉందని 225 ఒక ఎకరానికి సరిపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎంపీవోలు ఆర్ ఎస్ కె ఇన్చార్జి పాల్గొన్నారు


## భూగర్భ జలమట్టం పెంపునకు కలెక్టర్ ఆదేశాలు



**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లాలో భూగర్భ జలమట్టం పెరిగేలా చెరువులు నింపడం, పూడికతీత పనులు, చెక్‌డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, పంటకుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ నిధులను వినియోగించి అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇసుక, కంకర తవ్వకాల ప్రభావం జలమట్టంపై పడకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాపట్ల తాగునీటి చెరువు బలోపేతం కోసం రూ.8 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో జల వనరులశాఖ ఎస్ఈ అబూతలీమ్, భూగర్భ జలశాఖ ఏడి సురేష్, డ్వామా పిడీ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు

## బీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన...

శాప్ ఛైర్మన్ రవినాయుడు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 22** విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ని ఆయన నివాసంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించడం జరిగిందిఅన్నా. శాప్ ఛైర్మన్ రవి నాయుడు వెంట శాప్ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి, పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

– ఎస్. ఐ సత్యన్నారాయణ

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు పొందూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గణేష్ ఉత్సవ కమిటీలకు పలు సూచనలు అందజేస్తూ స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే వారు ముందుగా కమిటీని ఏర్పాటు చేసుకొని బాధ్యత తీసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత మున్సిపాలిటీ/ పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని , వ్యక్తిగత స్థలాలలో విగ్రహాలు పెట్టేవారు యజమాని అనుమతి తీసుకోవాలన్నారు.మండపాలు, విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేసినా ప్రజలకు, ట్రాఫిక్‌కి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మైకులు, సౌండ్ బాక్స్‌లకు డీఎస్పీ గారి అనుమతి తప్పనిసరి అని డీజే లకు అనుమతి లేదు అని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు జరపరాదని ఆదేశాలు జారీ చేశారు. హుండీలు, విలువైన వస్తువులు ఉంచినట్లయితే పూర్తి బాధ్యత కమిటీ సభ్యులు వహించాలన్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని, షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలను పలు సూచనలను అందజేశారు. ఇతర మతాల వారికి, ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా ఎటువంటి విభేదాలు రాకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, ఇతర అనుచిత కార్యక్రమాలు జరగరాదని, నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ఊరేగింపుల సమయంలో మద్యం సేవించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించడం అస్సలు అనుమతించబడదని ,ప్రతీ ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. . ఊరేగింపు తేదీలు, కార్యక్రమ వివరాలు ముందుగానే పోలీసులకు తెలియజేయాలని ,వాహనాల డ్రైవర్ల ఆధార్ కాపీలు, వివరాలు ఇవ్వాలన్నారు.



మండపాల ఏర్పాటు వివరాలు, నిబంధనలు పాటిస్తామన్న నోటరీ పత్రం పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని తెలియజేశారు.

# ఘనంగా “మెగా విశ్వంభరుడి” జన్మదిన వేడుకలు

**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):**పద్మవిభూషణ్ “ డాక్టర్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి “ సేవ స్ఫూర్తితో ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆదేశాల మేరకు చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ అధ్యక్షతన శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా శ్రీ మస్తానయ్య తాత దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తాదులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం స్టాలిన్ సినిమా రిలీజ్ సందర్భంగా స్థానిక వాసవి థియేటర్ నందు అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా మెగా అభిమానులు,జనసేన శ్రేణులు మాట్లాడుతూ సేవ అనే పదానికి స్ఫూర్తి ప్రదాత అయిన చిరంజీవి జన్మదిన అంటే మాకు ఒక పండగ లాంటిదని ఆయన ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మాకు స్ఫూర్తిని నింపుతూ మున్ముందు మరె న్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించా రు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు జనసేన పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు బండి శేఖర్,పురుషోత్తం జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్,ఎస్ కృష్ణ సీనియర్ నాయకులు పూల ఎర్రి స్వామి,కథల వీధి అంజి మైనారిటీ నాయకులు ఫిరోజ్ ఖాన్, మహమ్మద్ గౌస్, భాష,షామీర్ మెగా అభిమా నులు



అనిల్ కుమార్,ఆటో కృష్ణ,శ్రీ విజయ్ కుమార్, శ్రీ ఫణి,మనోజ్,అమర్,సూరి, వంశి,శంకర్,హర్ష,చరణ్ రెడ్డి, హేమంత్, పరమేష్,కొనకొండ్ల వెంకటేష్, అంజి,శంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమృత వర్షిని బాలల కళ్యాణాశ్రమంలో అన్నదానం మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించు కొని,ఆయన సేవాస్ఫూర్తితో గుంతకల్లు మండల అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో స్థానిక విశ్వహిందూ పరిషత్ బహుళార్థ సాధక కేంద్రం అమృత వర్షిని బాల కళ్యాణ ఆశ్రమంలో బాలల కోసం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేయాలి.

**పోడూరు, ఆగస్టు 22,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాపీ వర్కర్లకు ఎటువంటి ప్రమాదం జరిగినా ఆదుకునే విధంగా వసూలు చేసిన సెస్ నిధులు ద్వారా ఆర్థిక సహాయం చేసేవారిని జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం సహాయ కార్యదర్శి నాగశెట్టి గంగారం అన్నారు.ఇప్పుడు ఆ పరిస్థితి గత 6 సంవత్సరాలుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ కొత్తగా వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నాదనే ఆవేదన భవన నిర్మాణ కార్మికుల కలిగిందన్నారు. సంక్షేమ బోర్డు ఉన్నప్పుడు కార్మికుల భార్య, పిల్లలకు ప్రసూతి ఖర్చులు, ఆడపిల్లకు పెళ్లికి బహుమానం, కార్మికులకు మట్టి ఖర్చులు, సహజ మరియు ప్రమాద బీమాలు అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు అండగా ఉండేది అన్నారు. తక్షణం సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ బోర్డు ద్వారా వసూలు చేస్తున్న ఒక శాతం సెస్ ను కూడా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత ప్రయోజనాలకు వాడుకోవచ్చని చట్టాలు కూడా మార్పు చేశారని అన్నారు.



కార్మికులు పట్టు వదలకుండా సంక్షేమ పథకాలు అమలు చేసే వరకు ప్రభుత్వాలపై పోరాటం ఆగదని హెచ్చరించారు. పెనుగొండలోని చేగువేరా భవన నిర్మాణ కార్మికులసంక్షేమ సంఘం సభ్యుడు జడ్డు సత్తిబాబు పనిలో పరంజి మీద నుండి జారి పడటంతో సంఘం నిధులనుండి రూ 3000 ఆర్థిక సహాయం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంబాల ఆదినారాయణ, అధ్యక్షులు చలుమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వ్యక్తి ప్రవర్తనా విధానాన్ని అనుసరించే సమాజంలో నేరాలు.

**పోడూరు, ఆగస్టు 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి ) పాలకొల్లు నందు శుక్రవారం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ,కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు కెమిస్ట్రీ ,ఈగల్ క్లబ్ సంయుక్త అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా టి రాజరాజేశ్వరి అధ్యక్షతన సైబర్ నేరాలు–జాగ్రత్తలు అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకొల్లు పట్టణ సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ పృధ్వీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తి ప్రవర్తనా విధానాన్ని అనుసరించే సమాజంలో నేరాలు చోటుచేసుకుంటు న్నాయని నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందటంతో సైబర్ నేరాలు కూడా పెరిగాయని అందుకు కారణం కూడా మనిషి జీవనవిధానమే కారణమన్నారు. రకరకాల సోషల్ మీడియా లో మనం చేసే పోస్టులననుసరించి సైబర్ నేరగాళ్లు ఆద్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మన దగ్గర ఉన్న సంపదను దోచుకోవడానికి వెనుకాడటంలేదని అదీ కుదరకపోతే బ్లాక్ మెయిల్ కు గురిచేసి గందరగోళపరచి తాను అనుకున్నది సాధించు కుంటున్నాడన్నారు. దీనిని అరికట్టాలంటే ముందు మనకు సోషల్ మీడియా గురుంచి అందులో మన వ్యక్తిగత వివరాలను పోస్ట్ చేసే విధానం గూర్చి అవగాహన కల్గించుకోవాలన్నారు. సోషల్ మీడియా లో వచ్చే ప్రతి విషయాన్నీ ఆసక్తి గా తిలకించడం,ఇతరులకు పంపటం మానుకోవాల న్నారు.మన వ్యక్తిగత వివరాలను మనమే



ఎదుటి వారికీ అందించటం వలన మనమే ఇబ్బందులలో పడతామన్నారు. దీనిని గుర్తెరిగి ప్రతి ఒక్కరు బాధ్యత తోజీవించాల న్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఏ ఎస్సై మారిలింగం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకృష్ణ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం,అకడమిక్ కో ఆర్డినేటర్ డా వి యామిని, కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకులు రవికుమార్,ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ ఏ వంశీ,జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ, తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి, అర్థశాస్త్ర విభాగధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి ,అధ్యాపకులు డాక్టర్ వి విజయలక్ష్మి, శివకృష్ణ ,రమేష్ కుమార్,రామలక్ష్మి ,శిరీష, పార్థసారధి, జి డి శ్రీనివాసరావు ,పి శ్రీనివాసరావు, మనందరావు ,పి దుర్గేశ్వరి, కె .స్వర్ణలత, బి.ఆశాజ్యోతి, హెప్సిభా, జ్యోష్న, యం శిరీష,దశరథ్, మాధురి,రోహిత్ ,ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల ం పాల్గొన్నారు.

## డీఎస్ఏ స్టేడియంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన...

శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 22** విశాఖపట్టణంలో ఈనెల 29న జరగనున్న “నేషనల్ స్పోర్ట్స్ డే” సందర్భంగా విశాఖ జిల్లా కొమ్మాదిలోని డీఎస్ఏ స్టేడియంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు , తెలుగుయువత నాయకులు గంటా రవితేజ ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, పాడేరు, విశాఖ, మన్యం జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు కొవ్వాసు. జగదీశ్వరి, పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, పలువురు అర్జున అవార్డు గ్రహీతలు, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది సమయస్ఫూర్తికి పలువురు ప్రశంసలు



**గోపాలపుర/తాళ్లపూడి, ఆగస్టు22 ,ప్రజాజ్యోతి న్యూస్** గోపాలపురం మండలం గుడ్డిగూడెంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈసంఘటనలో 108 అంబులెన్సు సిబ్బంది అత్యంత వేగంగా స్పందించి, గాయపడిన వారిని వెంటనే కొవ్వూరు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురు వ్యక్తులకు మెరుగైన వైద్య సేవలు అవసర మని భావించి, వారిని 108 అంబులెన్సు ద్వారా రాజమం డ్రి జనరల్ హాస్పిటలకు తర లించడం జరిగింది.108 అంబు లెన్సు సిబ్బంది చూపిన తక్షణ స్పందన మరియు అప్రమత్త తకు స్థానిక శాసన సభ్యులు మద్దిపాటి వెంకట రాజు, స్థానిక సిఐ నాయక్, ఎస్ఐ మనోహర్, 108 రీజనల్ మేనేజర్ సురేష్, డిస్ట్రిక్ట్ మేనేజర్ దాసరి రాజు, ఈఎంటీ విజయ్ మరియు పైలట్ నాని బాబుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వారి సమయస్ఫూర్తి మరియు నిబద్ధత కారణంగా గాయప డిన వారికి సకాలంలో వైద్య సహాయం అందింది. ఈ సంఘ టనలో 108 అంబులెన్సు సిబ్బంది చూపిన సేవాతత్ప రతను స్థానిక ప్రజలు మరియు అధికారులు కొనియాడారు. సమాజంలో అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది

## నాణ్యతా లేని ప్యాచ్ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లు, అధికారు లపై చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ మంత్రికి ఫిర్యాదు



**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** నాణ్యతా లేని ప్యాచ్ రోడ్లు వేసిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయం వెలగ పూడి నందు రోడ్లు భవనాలు శాఖ మంత్రివర్యు లు బీసీ జనార్ధన్ రెడ్డికి ధర్మా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ గత నెలలో గుంతకల్లు మండలం నుండి దోనిముక్కల, మల్లెనిపల్లి, పులగుట్టపల్లి,నెలగొండ,నాగసముద్రం,అయ్యవారిపల్లి గ్రామా ల మీదుగా పామిడి మండలం దాకా వున్న పాత రోడ్డున కు ప్యాచ్(రిపేర్) చేయించడం జరిగింది.అయితే ఈ రోడ్డులో కాంట్రాక్టరులు,ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో తూతూ మంత్రంగా రోడ్లు రిపేరు చేయడంతో నెల రోజులకే పాడైపోవడం జరిగింది.వర్షాలు కురవడంతో మరల మామూలు స్థితికి రావ డంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నా రని,ఈ విషయం మీద క్వాలిటీ కంట్రోల్ అధికారులతో విచార ణ జరిపించి మరల తిరిగి నాణ్యతతో ప్యాచ్ రోడ్లు నిర్మించి,చర్యలు తీసుకోవాల ని మంత్రి కి విన్నవించడం జరిగింది.ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ విచారణ జరిపించి కాంట్రాక్టర్లు,అధికారులపై చర్య లు తీసుకుంటామని సానుకూ లంగా స్పందించడం జరిగింద ని తెలియజేశారు.

## జిల్లాలో ఎరువులు, పురుగు మందులు సమృద్ధిగా: కలెక్టర్



**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు సమృద్ధిగా ఉన్నాయని కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. అమరావతి నుంచి మంత్రి అచ్చం నాయుడు, సీఎస్ విజయానంద్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు అనంతరం ఆయన జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో 76 వేల హెక్టార్లలో పంటల సాగు ప్రారంభమైందని, ఇందులో 22 వేల హెక్టార్లు అదనంగా సాగు కుదిరిందని వివరించారు. ప్రస్తుతం 577 మెట్రిక్ టన్నుల ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులకు యూరియా సరిపడా ఉందని, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల వారీగా పర్యవేక్షణకు తాసిల్దార్, వ్యవసాయ అధికారులు, పోలీసులతో కమిటీలు ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్దించాలని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**గుంతకల్లు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన వికలాంగుల పింఛన్లను తిరిగి పునరుద్దించాలని శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వికలాంగులతో కలిసి రాస్తారోకో చేసి రోడ్డుపైనే అసిస్టెంట్ కమిషనర్ మేడం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు లక్షకు పైగా తొలగిస్తూ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కారణంగా వేలమంది వికలాంగుల కుటుంబాలలో తీరని బాధతో బ్రతుకు భారమై కొంతమంది ఆత్మహత్య ప్రయత్నం చేశారని, తిండి తిప్పలు లేక వారం రోజుల నుండి ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా వికలాంగుల బాధలను ఏ అధికారులు, ఏ ప్రజా ప్రతినిధులు పట్టించుకో వడం లేదు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం వికలాంగుల పింఛ న్లు తొలగించడం దుర్మార్గమ న్నారు .ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్దించాలని, పర్సంటేజ్ పేరుతో 15 వేల రూపాయలు ఇస్తున్న పింఛన్లకు కోత పెట్టరాదు, వికలాంగుల పింఛన్లను ఇతర పింఛన్లకు బదిలీ చేయకూడదు, గత రెండు సంవత్సరాలుగా వితంతువులు, వృద్ధులు, వికలాంగులు కొత్త పింఛన్లు రాక పోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు విడుదల చేయా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికలాంగులందరిని కలుపు కొని మున్సిపల్ ఆఫీసువద్ద నిరాహార దీక్షలు చేపడతామ న్నారు. ఈ రాస్తారోకో, ధర్నాలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, కసాపురం రమేష్ ,సురేంద్రబాబు పట్టణ కమిటీ సభ్యులు ఉల్లిగప్ప, షాష, జాకిర్, అబ్దుల్లా, జ్యోతి, లక్ష్మి బాయి, తిమ్మప్ప,రాము, కాధర్, ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు షకీరా,సుగుణ, సరస్వతి వికలాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి:

కే.సురేష్, ఎం.సూరిబాబు

దివ్యాంగుల రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం చేయాలి

ఈనెల 24న విజయవాడలో జరిగే సదస్సుకు తరలిరావాలి

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు,ఆగస్టు-22 :** దివ్యాంగుల న్యాయమైన సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని దివ్యాంగుల సంఘం ప్రతినిధులు కే సురేష్ ఎం సూరిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 24 ఆదివారం ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో విజయవాడ స్వాతంత్ర్య సమరయోధుల కమ్యూనిటీ హాలులో జరగనున్న విభిన్న ప్రతిభావంతుల రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని శుక్రవారం విభిన్న ప్రతిభావంతుల సంఘం ప్రతినిధులు కే సురేష్, ఎం సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లు తొలగించడం, నోటీసులు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. అనర్హులను తొలగించడం సరైనదని, అదే క్రమంలో గుర్తించాలన్నారు. దివ్యాంగులకు సంబంధించి 4 శాతం విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశం కల్పించాలన్నారు. వికలాంగుల 2016 చట్ట ప్రకారం వికలాంగులకు రాష్ట్ర పాయింట్ 50 నుంచి 10లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. 4 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని తదితర అంశాలపై నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సుకు అధిక సంఖ్యలో దివ్యాంగులు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్డిఓ .డి.ఎస్.పి. గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లకి సూచనలు సలహాలు చెప్పారు







**గోపవరం ఆగస్టు 22( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ లో ఈరోజు ఆర్డిఓ అధికారి ఏ చంద్రమోహన్ మరియు మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో బద్వేల్ .ఆర్ డి ఓ ఆఫీస్ నందు ఈనెల 27 వ తేదీన జరగబోయే గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లు తో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఆర్డీవో ఏ చంద్రమోహన్ మాట్లాడుతూ. అన్ని మండలాల గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లుకు అలాగే పీస్ మెంబర్లుకీ అందరికీ తెలియజేయడం ఏమనగా. వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ. ప్రతి ఒక్కరూ ఒక క్రమ పద్ధతిలో కమిటీ మెంబర్లు బాధ్యతగా వ్యవహరించి గణేషు ఉత్సవాలను జరుపుకోవాలని. హాజరైన ప్రతి మెంబర్లకి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అలాగే మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ గణేష్ ఉత్సవాలు లో ఎలాంటి గొడవలు జరగకుండా. ప్రమాదాలు కు గురికాకుండా బాధ్యతగా ఈ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని హాజరైన ప్రతి కమిటీ మెంబర్లకు తెలియజేశారు. అలాగే ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధతో జరుపుకోవాలని. ఏవైనా ఈ ఉత్సవాల్లో ఇబ్బందులు ఎదురైతే. కమిటీమెంబర్లు ఒక బాధ్యతగా వ్యవహరించి తగిన పద్ధతిలో పరిష్కరించుకోవాల్సింది గా. ఆయనచెప్పారు .అలాగే గణేష్ ఉత్సవం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రతి ఒక్కరికి చెప్పడం జరిగింది . ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే పోలీసువారికి తెలపవలసిందిగా . ఆయన ఈ సమావేశంలో ప్రతి కమిటీ మెంబర్లకి చెప్పారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన హోంగార్డ్స్ ను అభినందించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.





**అన్నమయ్య జిల్లా ఆగస్టు 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించిన 5 మందికి సివిల్ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారందరిని శుక్రవారం జిల్లా ఎస్పీ గారి కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్., గారు. పుష్ప గుచ్ఛాలు, శాలువాలు, సర్టిఫికెట్లతో ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. కృషి, పట్టుదల, మరియు ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని, హోంగార్డ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. హోంగార్డ్స్ గా విధులు నిర్వహిస్తూనే చదువు కొనసాగించడం, పరీక్షల కోసం సన్నద్ధం కావడం సులభమైన విషయం కాదని, అయినా కూడా వారు చూపిన ఆత్మవిశ్వాసం, పట్టుదల యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఉద్యోగంలోకి వచ్చిన తర్వాత కూడా అదే ఆదర్శాన్ని కొనసాగిస్తూ, నియమ నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలన్నారు. అలాగే, ఈ నేటి పోలీస్ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం కూడా చాలా కీలకం కావడంతో, అందులో నైపుణ్యం పెంచుకోవాలి. ఇతర హోంగార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ టెక్నాలజీ పరంగా సి.సి.కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్స్ ఆపరేట్ చేయడం, సి.సి.టి.ఎన్.ఎస్., కంప్యూటర్ స్కిల్స్, సి.డి.ఆర్.అనాలసీస్ మొదలైన టెక్నాలజీ తెలిసి ఉండాలని, శిక్షణా కేంద్రాలలో కొత్తగా వచ్చిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అన్నిటిలో మెరుగ్గా రాణించి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. ఉద్యోగాలు సాధించిన, బి.సంజీవ్, సి.గంగాధర్, బి.విజయకుమార్ నాయక్, టి.యం.ఖాజాపీర్, యం.నరసింహులు ఈ 5 మంది అభ్యర్థులు, తమకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడంలో అభినందించిన జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం. వెంకటాద్రి గారు, ఏఆర్ డిఎస్పీ యం. శ్రీనివాసులు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులు పోషకాహారం అవసరం:

టీబీ రోగులకు ఉచితంగా మందులు, నెలకు రూ వెయ్యి అందజేత

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, ఆగస్టు- 22 :** టీబీ వ్యాధిగ్రస్తులు రోగ నివారణకు ఉపయోగించే మందులకు అదరపు పోషకాహారం అవసరమని డాక్టర్ కోసూరు రామకృష్ణ ఆనందరాజు సూచించారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షులు నిక్షయ మిత్ర డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు, రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో 20 మంది టీబీ మందులువాడేవారికి పోషకాహారం కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ రాజు మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు అదనపు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా వ్యాధి నుండి త్వరగా కోలుకోవడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ లంకలకోడేరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి టీబీ యూనిట్ లో పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వాటితో పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని. ఈ మందులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శులు పోతాబత్తుల సత్యనారాయణ. ట్రెజరర్ గన్న బత్తుల శ్రీనివాసరావు, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్, ఫార్మసిస్ట్ పీవీ స్వామి, ఎస్ టి ఎస్ కే సత్తిబాబు, సూపర్వైజర్లు జి ఉదయ్ చందర్, ఎస్ కె అమలేశ్వరరావు,బి లక్ష్మీనారాయణ, ఎల్ టి లు కే వరప్రసాద్, గ్రామ టిడిపి నాయకులు నెక్కంటి ఆదినారాయణ, సిహెచ్ ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు

## సఖి వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించిన బాపట్ల ఎస్పీ





**బాపట్ల ఆగస్టు 22 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ తుషార్ దూడి శుక్రవారం పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి బాధిత మహిళలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు, సెంటర్ సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. సఖి సెంటర్ ద్వారా బాధిత మహిళలు వైద్య, న్యాయ, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్, తాత్కాలిక ఆశ్రయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ ఉషారాణి మహిళా పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


## బాపట్ల ఎమ్మెల్యే అభినందనలు కొత్త చైర్మన్‌గా తులసీ కుమారి బాధ్యతలు





**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల నియోజకవర్గానికి చెందిన గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి తూర్పు సత్రం చైర్మెన్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల క్యాంపు కార్యాలయంలో ఆమెను అభినందించారు. తూర్పు సత్రం చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన తులసీ కుమారి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతాజీ ప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కర్లపాలెం మండలం అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసైనికులు కారుమూరి అంజనేష్, సాయి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపద్బాంధవుడిలా ముదునూరి



**కాకినాడ ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** శంఖవరం, నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న ఎవరికైనా సహాయం చేయడమే ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని అధినేత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు గుల్లా ఆనంద్ భార్య కరుణకి,చల్లా సూర్యకాంతంలకు ఇటీవల పెరాలసిస్ రావడంతో వారిని పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఒక్కొక్క కుటుంబానికి 5 వేల రూపాయలు చొప్పున 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, తాటిపాక కృష్ణ, బలువు బాబి, ఎంపీటీసీ కొండి సతీష్ ,పెద్దింటి లక్ష్మణ్ ,బలువు హరిబాబు,పలివెల కొండలరావు, గంపల జయరాజు ,పలివెల ఈశ్వరరావు, కోణాల శ్యామ్,బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీల్ ఛైర్ అందజేత

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం డా.హెచ్ ఉషారాణి

**రాయచోటి ఆగస్టు 22 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని కె. రామాపురంలో ఉండే జర్నలిస్ట్ సుభాష్ చంద్రబోస్ కు యాక్సిడెంట్ జరిగి మంచపైన వున్నాడు అతనికి వీల్ ఛైర్ అవసరముందని తెలిసిన వెంటనే అతనికి కృష్ణ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ఉషారాణి, డాక్టర్ మహేశ్వర రాజు గార్ల ఆర్థిక సహాయంతో వీల్ ఛైర్ అందజేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు కృష్ణా హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ఉషారాణి, డాక్టర్ మహేశ్వర్ రాజు గార్లు మాట్లాడుతు జర్నలిస్ట్ సుభాష్ చంద్రబోస్ కు యాక్సిడెంట్ అయి అతనికి వీల్ ఛైర్ అవసరం ఉందని మాకు తెలిసిన వెంటనే మావంతుగా మేము అతనికి వీల్ ఛైర్ ఇవ్వడం జరిగిందని అలాగే వైద్య పరంగా అతనికి మా వంతుగా మేము సహాయపడగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు జర్నలిస్టులు రాజమోహన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

రైతు సేవా కేంద్రాలలో అవసరమైన ఎరువులను సిద్ధంగా ఉంచండి
రసాయనిక ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలకుండా పకడ్బంది చర్యలు తీసుకోండి
మండలాల వారీగా బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించండి
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, ఆగస్టు 22 ప్రజా జ్యోతి** జిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వ్యవసాయాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ యూరియా కొరత రానివ్వకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లు, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే రసాయనిక ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలించినా, తగినన్ని నిలువలు లేవని నివారించినా సంబంధిత సంస్థలపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో రైతులకు అవసరమైన రసాయనిక ఎరువుల కొరత రానీయకుండా సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల్లో బృందాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టాలని కలెక్టర్ సూచించారు.

# ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరిస్తాం

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, ఆగస్టు 22 ప్రజా జ్యోతి** ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఆర్ఓ మధుసూదన్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా మూడవ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను నిర్వహించి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగులు తమ బాధ్యతలను గుర్తించి మరింత సమర్థవంతంగా పనులు చేయాలని ఆయన ఆదేశించారు. వేతనాల చెల్లింపు, బదిలీలకు సంబంధించిన అర్జీలే ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. అన్ని సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ సమస్యలకు పరిష్కార చర్యలు 1)వివిధ మండలాల నుండి ఐదుగురు వీఆర్ఓ లు డిప్యూటేషన్ నిమిత్తం దరఖాస్తు చేయగా, కలెక్టర్ అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిఆర్ఓ కు ఆదేశాలు జారీ చేశారు. 2)వివిధ కారణాలతో సస్పెండ్ అయిన నలుగురు ఉద్యోగులను రీ-ఇన్స్టేషన్ చేసేందుకు ఫైల్ సర్క్యులేట్ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. 3)పిటిఎం మండలంలో తాసిల్దారు వీఆర్ఓగా విధుల్లో చేర్చుకోవడం లేదని బాధితుడు దరఖాస్తు సమర్పించగా, వెంటనే విధుల్లో చేర్చుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. 4)వీఆర్ఓ మంజునాథ్ 2016లో పరీక్షల నిమిత్తం సెలవుపై వెళ్ళినందున ఆ సెలవును రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను ఆదేశించారు. 5)డిజిటల్ అసిస్టెంట్ గోపాల్ నాయక్ కె.వి.పల్లి మండలం నుండి పీలేరు ప్రాంత సమీపంలో మార్పు చేయాలని దరఖాస్తు చేయగా, తగు చర్యలు తీసుకొని మార్పు చేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ఉద్యోగులు సమర్థవంతంగా పని చేస్తేనే పరిపాలన బలోపేతం అవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత మెరుగైన రీతిలో చేరుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 20 మంది ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి ఉద్యోగులకు భరోసా కల్పించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## అంబరాన అంటిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**రాయచోటి ఆగస్టు 22 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని అన్నమయ్య జిల్లా నిరాశ్రయుల భవనంలో శుక్రవారం రాయచోటి చిరంజీవి యువత అధ్యక్షులు చిన్నారి జయరాం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్బద్దర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) హాజరయ్యారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు నిరాశ్రయులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి దిండ్లు, దుప్పట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శివప్రసాద్ నాయుడు మాట్లాడుతూ 'పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని గుట్ట బాబు పేర్కొన్నారు.



## చెట్టు పొడిచారు ప్రాణం తీశారు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఈరోజు వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమళ్ళ రంగారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రములో కూటమి ప్రభుత్వం చెట్టు పూడిచారు తానం తీశారు అనే విధంగా దివ్యాంగుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని దివ్యాంగులంతా రాష్ట్రవ్యాప్తంగా ఆవేదనకు గురి అవుతున్నారు మేము కూటమి ప్రభుత్వానికి ఒకటే విన్నపం తెలియజేస్తున్నాం 23 రకాల పెన్షన్లు రాష్ట్రంలో జరుగుతున్నవి ఈ 23 రకములు కంటే లాస్ట్ ఒక వికలాంగులు పెన్షన్ అని ఆ కుటుంబం అన్ని రకాల ఇబ్బందులు పడే కుటుంబమని ఇటువంటి కుటుంబం పై రే సర్వే పెట్టి నిజమైన వికలాంగులందరూ రోడ్లపైకి వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ పింఛను పోతే వేరే బతుకుదెరువు అంటూ లేదు అని ఎవరెవరు ఆవేదన వాళ్ళు పడుతూ ఆత్మహత్యలకు కూడా వెనకాడని పరిస్థితి పాలం చేశారు అని మేము ఎందుకు చెప్పుతున్నాము అంటే 3000 పెన్షన్ 6000 పెంచడం జరిగింది. అయితే ఈ రీసర్వే పెట్టిన దానివలన నిజమైన వికలాంగులు ఇబ్బందులు పడుతూ వేరే బతికే దానికి దారి లేక ఆవేదన చెందుతున్నారు ఈ కుటుంబం పైన కూటమి ప్రభుత్వానికి విమాత్రం నుంచి ఈ ఆలోచన విరమించుకొని యధావిధంగా రాష్ట్రంలో ఉండబడినటువంటి వికలాంగులకు అందరికీ కూడా గతం ఏ విధంగా ఇస్తున్నారో అదే విధంగా ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి పవన్ కళ్యాణ్ గారికి యువ నాయకులు లోకేష్ గారికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి గారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ మా కుటుంబాలకు న్యాయం చేయాలని మరి మరి ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాం

## బల్లికురవలో వరుస దొంగతనాలకు తెర
## అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్



**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల జిల్లా బల్లికురవ పోలీసులు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పల్నాడు జిల్లా నర్సరావుపేటకు చెందిన అంతర్రాష్ట్ర దొంగ కత్తి రవికుమార్ (31)ను అరెస్ట్ చేశారు. ముద్దాయి నుండి .13 లక్షల రూపాయల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బల్లికురవలో జరిగిన దొంగతనాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని సాంకేతిక ఆధారాలతో సిఐ వెంకటరావు పర్యవేక్షణలో ఎస్ఐలు నాగరాజు, పట్టాభిరామయ్య బృందాలు గొర్రెపాడు ఎక్స్ రోడ్ వద్ద ముద్దాయిని పట్టుకున్నారు. నాదెండ్ల, రాజానగరం, కర్నూలు సహా ఐదు కేసులను ఛేదించారు. ముద్దాయిని పట్టిన సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్, డీఎస్పీ రామాంజనేయులు అభినందించారు.


## రాజకీయాల్లో ఉన్నంత వరకు జగన్ తోనే

కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
వైసీపీ రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 22 ప్రజా జ్యోతి** తాను రాజకీయాల్లో కొనసాగినంత కాలం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెన్నంటే ఉంటానని, రాజకీయాలు విరమిస్తాను తప్ప వేరే పార్టీలో చేరే ఉద్దేశం తనకు లేదని ఉండబోదని మేడా రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొన్ని మీడియా సంస్థలలో తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తాను ఎప్పటికీ జగన్ విధేయుడు గానే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. 30 సంవత్సరాలుగా పరిచయం ఉన్న మిత్రుడి గానే కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున్ ఖర్గేని కలవడం జరిగిందని, దీనికి లేని రాజకీయాలు ఆపాదించవద్దని ఆయన సూచించారు. తనకు ఎంతో గౌరవం ఇచ్చి రాజ్యసభ సభ్యుడిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విధేయుడుగా రాజకీయాలలో కొనసాగుతానని మేడ రఘునాథ్ రెడ్డి తెలిపారు.

## త్రాగునీరు, పారిశుద్ధ్యంపై జె. రఘునాథ రెడ్డి దృష్టి
## నిర్లక్ష్యం చేస్తే చర్యలు



**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు వంటి సేవలపై మునిసిపల్ కమిషనర్ జె. రఘునాథ రెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. విజయలక్ష్మి పురం, చెంగల్రాయుడు తోట, రాజీవ్ గాంధీ కాలనీ ప్రాంతాల్లో పరిశీలన చేసి రోడ్లపై పేరుకుపోయిన బిల్డింగ్ వేస్ట్, చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. పనిలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు వెనుకాడబోమన్నారు .సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజూ వార్డుల్లో పర్యటించి సేవలలో ఎక్కడైనా అంతరాయం ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. అనంతరం మూర్తి రక్షణ నగర్‌లోని త్రాగునీటి చెరువు, ఫిల్టరేషన్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన కమిషనర్ నీటి మట్టం, మోటార్ల పనితీరు, నీటి నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి, నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.తరువాత 9వ వార్డు చిల్లర గొల్లపాలెంలో పైపులైన్ లీకేజీ, 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ చెరువులో మురుగునీటి తరలింపును పరిశీలించారు. సమస్యలు వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్. కరుణ, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లకు మరో అవకాశం కల్పిస్తాం:

కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** ప్రత్యేక గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన కలెక్టర్.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ మరియు ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశం నిర్వహించి, పింఛన్ సమస్యలపై వివిధ ప్రతిభావంతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెరిఫికేషన్‌లో తొలగించబడిన వికలాంగుల పింఛనుదారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు. అర్హులు మండల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల వద్ద అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. తిరిగి వెరిఫికేషన్ అనంతరం పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆరోగ్య అధికారి విజయమ్మ, మహిళా శిశు సంక్షేమ అధికారి రాధామాధవి, గ్రామీణ అభివృద్ధి శాఖ పీడీ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరిగిఅనంతగిరి మండల గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**అనంతగిరి మండలం ఆగస్టు 22. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం పరిధి అరకు. అనంతగిరి. డుంబ్రిగూడ. ముంచింగిపుట్టు హుకుంపేట. పెదబయలు మండలాలు ఉన్నాయి. అనంతగిరి మండలం మినహాయించి మిగతా ఐదు మండలాలకు తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థ గత ఎన్నికలు నిర్వహణ పూర్తయి గ్రామ కమిటీలు. మండల కమిటీలు ఏర్పడ్డాయి.ఐదు మండలాల్లో ఎటువంటి ఘర్షణలులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయినప్పటికీ అనంతగిరి మండలంలోమాత్రం నేటికీ మండల కమిటీ ఏర్పడలేదు కారణాలు అనేకం ఉన్నాయి. గ్రామ కమిటీలఎన్నికల నిర్వహణసమయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఒక వర్గం. లేదని మరొక వర్గం ఒకరికి.ఒకరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదులు చేసుకున్నారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి ఒక వర్గం శ్రావణ్ కుమార్ అని.మరో వర్గందొర అని రెండు వర్గాలుగా విడిపోయి ఒకరికి ఒకరు కొట్టుకు చస్తున్నారు. వాస్తవంలోకి వెళితే ఇద్దరు నాయకులు మంచి మిత్రులు మంచిగా పని చేసుకుంటుపోతున్నారు. ఇద్దరు నాయకులు వల్లఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్థానిక నాయకులు మాత్రం పార్టీ పరమైన గొడవలకు దిగుతున్నారు. దీంతో మండల కమిటీ ఏర్పాటు వాయిదా పడుతూ వస్తుంది. ఒక వర్గం గ్రామ కమిటీలను రద్దు చేసి తిరిగి ఎన్నికల నిర్వహించాలని. మరో వర్గం ఇప్పటికే గ్రామ కమిటీ ల ఏర్పాటు పూర్తి అయిందని మండల కమిటీ ఎన్నికల నిర్వహించి కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్లు చేస్తున్నారు. గ్రామ కమిటీల అధ్యక్ష.కార్యదర్శుల ఎంపికలో వైసీపీ పార్టీకి చెందిన కొందతిరిగిఅనంతగిరి మండల గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనంతగిరి మండలం ఆగస్టు 22. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం పరిధి అరకు. అనంతగిరి. డుంబ్రిగూడ. ముంచింగిపుట్టు హుకుంపేట. పెదబయలు మండలాలు ఉన్నాయి. అనంతగిరి మండలం మినహాయించి మిగతా ఐదు మండలాలకు తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థ గత ఎన్నికలు నిర్వహణ పూర్తయి గ్రామ కమిటీలు. మండల కమిటీలు ఏర్పడ్డాయి.ఐదు మండలాల్లో ఎటువంటి ఘర్షణలులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయినప్పటికీ అనంతగిరి మండలంలోమాత్రం నేటికీ మండల కమిటీ ఏర్పడలేదు కారణాలు అనేకం ఉన్నాయి. గ్రామ కమిటీలఎన్నికల నిర్వహణసమయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఒక వర్గం. లేదని మరొక వర్గం ఒకరికి.ఒకరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదులు చేసుకున్నారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి ఒక వర్గం శ్రావణ్ కుమార్ అని.మరో వర్గందొర అని రెండు వర్గాలుగా విడిపోయి ఒకరికి ఒకరు కొట్టుకు చస్తున్నారు. వాస్తవంలోకి వెళితే ఇద్దరు నాయకులు మంచి మిత్రులు మంచిగా పని చేసుకుంటుపోతున్నారు. ఇద్దరు నాయకులు వల్లఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్థానిక నాయకులు మాత్రం పార్టీ పరమైన గొడవలకు దిగుతున్నారు. దీంతో మండల కమిటీ ఏర్పాటు వాయిదా పడుతూ వస్తుంది. ఒక వర్గం గ్రామ కమిటీలను రద్దు చేసి తిరిగి ఎన్నికల నిర్వహించాలని. మరో వర్గం ఇప్పటికే గ్రామ కమిటీ ల ఏర్పాటు పూర్తి అయిందని మండల కమిటీ ఎన్నికల నిర్వహించి కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్లు చేస్తున్నారు. గ్రామ కమిటీల అధ్యక్ష.కార్యదర్శుల ఎంపికలో వైసీపీ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను. అసెంబ్లీ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థికి సహకరించిన వ్యక్తులను దొంగచాటుగా నియమించి కొందరుపేర్లను మార్పు చేశారని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో కొత్తగా తిరిగి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో జిల్లా అధిష్టానం ఉన్నట్లువిశ్వసనీయ సమాచారం ఎక్కువ శాతం మంది నాయకులు. కార్యకర్తలుఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. రు వ్యక్తులను. అసెంబ్లీ ఎన్నికలలో ఇండిపెండెంట్ తిరిగిఅనంతగిరి మండల గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనంతగిరి మండలం ఆగస్టు 22. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం పరిధి అరకు. అనంతగిరి. డుంబ్రిగూడ. ముంచింగిపుట్టు హుకుంపేట. పెదబయలు మండలాలు ఉన్నాయి. అనంతగిరి మండలం మినహాయించి మిగతా ఐదు మండలాలకు తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థ గత ఎన్నికలు నిర్వహణ పూర్తయి గ్రామ కమిటీలు. మండల కమిటీలు ఏర్పడ్డాయి.ఐదు మండలాల్లో ఎటువంటి ఘర్షణలులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయినప్పటికీ అనంతగిరి మండలంలోమాత్రం నేటికీ మండల కమిటీ ఏర్పడలేదు కారణాలు అనేకం ఉన్నాయి. గ్రామ కమిటీలఎన్నికల నిర్వహణ సమయంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని ఒక వర్గం. లేదని మరొక వర్గం ఒకరికి.ఒకరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదులు చేసుకున్నారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి ఒక వర్గం శ్రావణ్ కుమార్ అని.మరో వర్గందొర అని రెండు వర్గాలుగా విడిపోయి ఒకరికి ఒకరు కొట్టుకు చస్తున్నారు. వాస్తవంలోకి వెళితే ఇద్దరు నాయకులు మంచి మిత్రులు మంచిగా పని చేసుకుంటుపోతున్నారు. ఇద్దరు నాయకులు వల్లఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్థానిక నాయకులు మాత్రం పార్టీ పరమైన గొడవలకు దిగుతున్నారు. దీంతో మండల కమిటీ ఏర్పాటు వాయిదా పడుతూ వస్తుంది. ఒక వర్గం గ్రామ కమిటీలను రద్దు చేసి తిరిగి ఎన్నికల నిర్వహించాలని. మరో వర్గం ఇప్పటికే గ్రామ కమిటీ ల ఏర్పాటు పూర్తి అయిందని మండల కమిటీ ఎన్నికల నిర్వహించి కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్లు చేస్తున్నారు. గ్రామ కమిటీల అధ్యక్ష.కార్యదర్శుల ఎంపికలో వైసీపీ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను. అసెంబ్లీ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థికి సహకరించిన వ్యక్తులను దొంగచాటుగా నియమించి కొందరుపేర్లను మార్పు చేశారని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో కొత్తగా తిరిగి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో జిల్లా అధిష్టానం ఉన్నట్లువిశ్వసనీయ సమాచారం . ఎక్కువ శాతం మంది నాయకులు. కార్యకర్తలుఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. అభ్యర్థికి సహకరించిన వ్యక్తులను దొంగచాటుగా నియమించి కొందరుపేర్లను

# అమరవీరుల బాటలో ప్రయనిద్దాం....

సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం.

**పోడూరు, ఆగస్టు 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** తమ కోసం తాముగా అనేకమంది జీవిస్తుంటారు కానీ ప్రజల కోసం తమ విలువైన ప్రాణాలు సైతం అర్పించేవారు అతి తక్కువ మందే ఉంటారని అటువంటి వారిలో అమరవీరుల కామ్రేడ్ ప్రేరేప మృత్యుంజయుడు, తాళ్ల బసవ మల్లయ్యలు అగ్రగన్యులని సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం అన్నారు. అమరవీరులు అమర జీవుల వర్ధంతి వేడుకలు శుక్రవారం ఆచంట కచేరి సెంటర్లో మండల కార్యదర్శి పి మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ముందుగా తుపాకీ గుళ్ళుకు ప్రాణాలకు పెంచిన అమరవీరుడు కామ్రేడ్ ప్రేరేప మృత్యుంజయు, కామ్రేడ్ తాళ్ల బసవ మల్లయ్యలు, అమర జీవులు కామ్రేడ్ దిగుపాటి ప్రకాశరావు, కామ్రేడ్ నెక్కంటి రామదాసు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా దిగుపాటి ప్రకాష్ రావు స్థూపం వద్ద ఉన్న జెండాను సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, ఆచంట కచేరి సెంటర్లో కామ్రేడ్ పేరేపి మృత్యుంజయుడు స్థూపం వద్ద జెండాను కామ్రేడ్ సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు అమర జీవులు చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీతారాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ లు మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు ఇటువంటి నిష్కళంక నిస్వార్థ ప్రజా నాయకులను మరే దర్నో తుపాకీ గుళ్ళు బలిసిందని







ఆవేదన చేశారు. అమర జీవులు బాటలోనే కామ్రేడ్ దిగుపాటి ప్రకాష్ రావు, నెక్కంటి రామదాసు వంటి త్యాగజీవులందరూ ఆచంటలో తుది శ్వాస విడిచే వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు. త్యాగ జీవుల ప్రజా పోరాటాల చరిత్రను పునర్వాలోకనం చేసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లవలసిన ఆవశ్యకత ఎంతనే ఉందన్నారు.. ప్రస్తుతం రాజకీయాల్లో అమరవీరులు త్యాగజీవుల వారసత్వం పుణికి పుచ్చుకుని సిపిఎం స్వచ్ఛమైన రాజకీయాలను ప్రజాపకరమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో మతోన్మాద కార్పొరేట్ రాజకీయ వ్యక్తులు పేద సామాన్య ప్రధానకంపై మోయలేని భారాలను పన్నులను విధిస్తూ ప్రజా జీవన వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అడుగులకు మడుగులు లోత్తుతూ రాష్ట్ర ప్రజలపై భారాలు వేస్తుందని వాపోయారు. నిత్యవసర వస్తువు ధరలు పెట్రోల్ డీజిల్ ఎరువులు పురుగుమందులు ధరలు విపరీతంగా పెంచే అన్నారు. స్మార్ట్ మీటర్ల బలవంతంగా బిగించి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఆచంట మండలంలో అమరవీరులు అమర్ జీవుల పోరాట స్ఫూర్తితో అనేక ప్రజా సంస్థలపై ఐక్యంగా పోరాడి విజయాలు సాధించామన్నారు. అనేక పోరాటాలతో సేవా కార్యక్రమాలను ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతగోపాలన్, మండల కమిటీ సభ్యులు తలుపురీరు బుల్లబ్బాయి, ఎస్ వి ఎన్ శర్మ, కుసుమే, బండి రంగారావు, నెక్కంటి కృష్ణమూర్తి, గుత్తుల రంగారావు, కొండేటి సత్యనారాయణ, కొండేటి రాఘవులు, వెంకట్రావు, సిర్రా నరసింహమూర్తి, రాపాక సత్యనారాయణ, గెద్దాడ త్రిమూర్తులు, సిర్రా విగ్నేశ్వరుడు, మానుకొండ వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఆర్టీసీ డిపోను సందర్శించిన వైస్ చైర్మన్ - ఎండీ ద్వారకా తిరుమలరావు



**బాపట్ల ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల ఏపీఎస్ ఆర్టీసీ డిపోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్. ద్వారకా తిరుమలరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్, డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి. సాంబ్రాజ్యం, బాపట్ల ఇంచార్జ్ డిపో మేనేజర్ శ్యామల, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.సందర్శనలో భాగంగా డిపో పరిసరాలను పరిశీలించిన వైస్ చైర్మన్ ఎండీ ద్వారకా తిరుమలరావు, డిపోలో సిబ్బంది సమస్యలు, వాహనాల నిర్వహణ, సదుపాయాలపై అధికారుల నుండి సమాచారం తీసుకున్నారు. రవాణా సంస్థ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పండుగ సీజన్ సమయంలో అదనపు బస్సులు నడపడం, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీసీ అధికారులతో పాటు స్థానిక సిబ్బంది, ఇతర విభాగాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## ఆలయాలకు శ్రావణ శుక్రవారం

### శోభఘనంగా కుంకుమ పూజలుఅమ్మ వారికి ఓడిబియ్యం సమర్పించిన మహిళలు

**జగిత్యాల :** మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి.జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించిశ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తుల భజనలతో ఆలయం లలితామాతనామ స్మరణతో మారుమ్రోగింది.లలితమాతఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది.అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించగా భక్తులు స్వీకరించారు.జగిత్యాల పట్టణంలోని చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అష్టలక్ష్మి దేవాల యం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

## తిరిగిఅనంతగిరి మండల గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**అనంతగిరి మండలం ఆగస్టు 22. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం పరిధి అరకు. అనంతగిరి. డుంబ్రిగూడ. ముంచింగిపుట్టు హుకుంపేట. పెదబయలు మండలాలు ఉన్నాయి. అనంతగిరి మండలం మినహాయించి మిగతా ఐదు మండలాలకు తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థ గత ఎన్నికలు నిర్వహణ పూర్తయి గ్రామ కమిటీలు. మండల కమిటీలు ఏర్పడ్డాయి.ఐదు మండలాల్లో ఎటువంటి ఘర్షణలులేకుండా ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయినప్పటికీ అనంతగిరి మండలంలోమాత్రం నేటికీ మండల కమిటీ ఏర్పడలేదు కారణాలు అనేకం ఉన్నాయి. గ్రామ కమిటీలఎన్నికల నిర్వహణసమయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఒక వర్గం. లేదని మరొక వర్గం ఒకరికి.ఒకరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదులు చేసుకున్నారు. ఇక్కడ ఒక విషయం గమనించాలి ఒక వర్గం శ్రావణ్ కుమార్ అని.మరో వర్గందొర అని రెండు వర్గాలుగా విడిపోయి ఒకరికి ఒకరు కొట్టుకు చస్తున్నారు. వాస్తవంలోకి వెళితే ఇద్దరు నాయకులు మంచి మిత్రులు మంచిగా పని చేసుకుంటుపోతున్నారు. ఇద్దరు నాయకులు వల్లఎటువంటి ఇబ్బంది లేకపోయినా స్థానిక నాయకులు మాత్రం పార్టీ పరమైన గొడవలకు దిగుతున్నారు. దీంతో మండల కమిటీ ఏర్పాటు వాయిదా పడుతూ వస్తుంది. ఒక వర్గం గ్రామ కమిటీలను రద్దు చేసి తిరిగి ఎన్నికల నిర్వహించాలని. మరో వర్గం ఇప్పటికే గ్రామ కమిటీ ల ఏర్పాటు పూర్తి అయిందని మండల కమిటీ ఎన్నికల నిర్వహించి కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్లు చేస్తున్నారు. గ్రామ కమిటీల అధ్యక్ష.కార్యదర్శుల ఎంపికలో వైసీపీ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను. అసెంబ్లీ ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థికి సహకరించిన వ్యక్తులను దొంగచాటుగా నియమించి కొందరుపేర్లను మార్పు చేశారని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో కొత్తగా తిరిగి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో జిల్లా అధిష్టానం ఉన్నట్లువిశ్వసనీయ సమాచారం . ఎక్కువ శాతం మంది నాయకులు. కార్యకర్తలుఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు.

## పంచాయతీ ప్రగతి సూచికపై శిక్షణ స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి




**బాపట్ల ఆగస్టు 23 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ ప్రగతి సూచిక (పిఏ ఐ 1.0) వర్క్‌షాప్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఉప మండల అభివృద్ధి అధికారులకు శిక్షణ ఇవ్వబడింది. గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల సమాచారాన్ని యాప్‌లో నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించారు.గ్రామ సచివాలయాల్లో సమన్వయ లోపం కారణంగా జాతీయస్థాయిలో గ్రామపంచాయతీల ప్రగతికి గుర్తింపు దక్కడం లేదని జిల్లా పంచాయతీ అధికారి కె.ఎల్. ప్రభాకర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వర్క్‌షాప్ నిర్వహించారని చెప్పారు. త్వరలో జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా స్వామిత్వ గ్రౌండ్ ట్రూతింగ్ సర్వేను ఈ నెల 31లోగా పూర్తి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 ఇళ్లకు కొలతలు వేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఈ సర్వేను ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, సెలవుల్లో కూడా కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు.

## సచివాలయ ఉద్యోగి బలవనర్మణం



**సుండుపల్లి ఆగస్టు 22 ప్రజా జ్యోతి** చేతికొచ్చిన కుమారుడు బలవన్మరణం చేసుకుని విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో ఆక్రందనలు నింపాయి. వివరాల్లోకి వెళ్తే రాయచోటికి చెందిన ఇమ్రాన్ బాషా తిమ్మసముద్రం గ్రామ సచివా లయంలో ఉద్యాన సహాయకుడిగా విధులు నిర్వర్తిస్తు న్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండేళ్ల క్రితం సోదరి కూడా మరణించడంతో తండ్రి మతిస్థిమితం కోల్పో యాడు. ఇప్పుడు కుమారుడు శవమై కనిపించడంతో ఆ తండ్రి బాధ వర్ణణాతీతంగా మారింది. ఆ తండ్రి ఆవేదన స్థానికులను కలిచివేసింది. మంచి ఉద్యోగం ప్రశాంతంగా జీవించాల్సిన యువకుడు ఇలా బల వన్మరణానికి పాల్పడటం కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని కోల్పోవడం జీర్ణించుకోలేకున్నామని సహోద్యో గులు తమ బాధను వ్యక్తం చేసి, సంతాపాన్ని తెలియ జేశారు. కాగా ఇమ్రాన్ బాషా ఆత్మహత్యకు గల కార ణాలు తెలియాల్సివుంది.

## భర్త, కుమార్తె హత్య కేసులో భార్యకు జీవిత ఖైదు



**విజయనగరం ఆగస్టు 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** విజయనగరం భర్త, కుమార్తెను హత్య చేసిన కేసులో నిందితురాలు వెంకట జ్యోతిర్మయి (34)కి జీవిత ఖైదు, మరో ఇద్దరు నిందితులు చొక్కా నరేష్ (42), పొడ రాజు అలియాస్ ముక్కు (38)లకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ విజయనగరం ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించింది.2015లో భీమిలి మండలం నగరపాలెం గ్రామానికి చెందిన జ్యోతిర్మయి తన ప్రియుడు రాగాతి రాము సహకారంతో భర్త రమేష్‌ను హత్య చేయగా, ఈ విషయాన్ని చూసిన చిన్న కుమార్తె సౌమ్య (6)ను కూడా నిందితులు హత్య చేశారు. అనంతరం విచారణ జరిపిన పోలీసులు నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు చేశారు. విచారణలో ఎ-1 రాగాతి రాము ప్రమాదంలో మరణించాడు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ,ఇది ఒక క్రూరమైన హత్య. నిందితులను శిక్షించేందుకు పోలీసులు, ప్రాసిక్యూషన్ బృందం కష్టపడ్డారు. బాధితులకు న్యాయం జరిగేలా కోర్టు తీర్పు వెలువరించడం ప్రశంసనీయమైంది. ఇటువంటి కేసుల్లో ఎవ్వరైనా తప్పించుకోలేరని ఇది మరోసారి నిరూపితమైంది అని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.రఘురాం వాదనలు వినిపించగా, విజయనగరం 2వ పట్టణ సిఐ శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది కీలక పాత్ర పోషించినందుకు ఎస్పీ అభినందించారు.



### చిరు-

## బాబీ మరో సినిమా..

# అఫీషియల్ పోస్టర్ రిలీజ్

'భోళా శంకర్' వచ్చి రెండేళ్లు దాటిపోయింది. ఆ సినిమా ఫలితం వల్ల ఆలోచనలో పడిపోయిన చిరంజీవి రూట్ మార్చారు. 'విశ్వంభర' మొదలుపెట్టారు. అయితే ఇది భారీ బడ్జెట్ చిత్రం కావడంతో లేట్ అవుతూ వస్తోంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలోనూ ఓ చిత్రం చేస్తున్నారు. దీనికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అలానే శ్రీకాంత్ ఓదెలతోనూ ఓ మూవీ కమిట్ అయ్యారు. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ కన్ఫర్మ్ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లో చిరు సినిమాలు చేస్తున్నారు గానీ సరైన ఫలితాలు రావట్లేదు. ఈ క్రమంలోనే వచ్చి మంచి కమర్షియల్ హిట్ అయిన సినిమా 'వాల్తేరు వీరయ్య'. ఈ చిత్రానికి బాబీ దర్శకుడు. ఇప్పుడు మరోసారి చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ బాబీ అందుకున్నాడు. యష్ 'టాక్సిక్', దళపతి విజయ్ 'జననాయగన్' చిత్రాల్ని నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్.. చిరు-బాబీ కొత్త చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. 'మెగా 158' పేరుని ఈ ప్రాజెక్టుకి వర్కింగ్ టైటిల్‌గా నిర్ణయించారు. నెత్తురు-గొడ్డలిని పోస్టర్‌లో చూపించారు. చూస్తుంటే ఇది యాక్షన్ మూవీలా అనిపిస్తుంది. మరి షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారు. హీరోయిన్, సంగీత దర్శకుడు ఎవరనేది త్వరలో వెల్లడిస్తారేమో?

# విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?



"సినిమా అంటే ఒక సెలబ్రేషన్. కమర్షియాలిటీ కూడా. అయితే ఈ తరహా చిత్రాలతో పాటు ఒక్కొక్కసారి మనల్ని ఆలోచింపజేసే 'పరదా'లాంటి చిత్రాలు కూడా రావాలి. 'పరదా' చాలా కొత్త కథ. నిజాయితీగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఫ్యామిలీస్‌తో కలిసి చూడాల్సిన సినిమా ఇది" అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, సంగీత, దర్శన, రాజేంద్రప్రసాద్, రాగ్ మయూర్ ఇతర కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'పరదా'. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్ అండ్ డీకే సపోర్ట్‌తో 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో అనుపమా పరమేశ్వరన్ చెప్పిన సంగతులు.

### కనెక్ట్ అయ్యా..

'పరదా'లాంటి కథలు తెలుగులోనే కాదు... భారతీయ సినిమాలోనూ చాలా అరుదు. ఈ తరహా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో కూడిన కథ నా దగ్గరకు రాలేదు. అందుకే దర్శకుడు ప్రవీణ్ కథ చెప్పినప్పుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరైనా ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది సక్సెస్‌గా భావిస్తాను.



# పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్

# 'వార్ 2' చూడలేదు.. 'కూలీ'కి వెళ్దామంటే ఓకే చెప్పాను



నారా రోహిత్ హీరోగా నటించిన 'సుందరకాండ' చిత్రం ఆగస్టు 27న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తన మూవీ ప్రమోషన్స్ కోసం ఆయన పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కూలీ, వార్2 సినిమాలు చూశారా..? ఎలా ఉన్నాయంటూ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంలో రోహిత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్ సినిమా విడుదలైతే తప్పకుండా తన కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ అభిమానులు చూస్తారు. అయితే, కొంత కాలంగా తారక్‌ను నందమూరి, నారా ఫ్యామిలీలు దూరంగానే ఉంచుతూ వస్తున్నాయి. వార్ 2 మూవీ విడుదల సమయంలో తారక్‌పై టీడీపీ ఎమ్మెల్యేనే భూతులతో విరుచుకుపడ్డాడు. అయితే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో వార్2 సినిమా చూశారా అని 'నారా రోహిత్'ని ప్రశ్నించారు. అందుకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. 'వార్ 2 సినిమా చూడలేదు. మా గ్యాంగ్ అంతా కూలీ సినిమా చూద్దాం అన్నారు. అప్పుడు నేనూ కూడా 'కూలీ' కోసమే వెళ్లాను. సినిమా అక్కడక్కడ నచ్చింది. ఓవరాల్‌గా పర్వాలేదు. వార్2 చూడలేదు. కానీ, సమయం దొరికితే తప్పకుండా చూస్తాను.' అని అన్నారు. అయితే, ఇక్కడ నారా రోహిత్‌ను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మొదట కుటుంబ సభ్యుల సినిమాకు ప్రాధాన్యత ఇవ్వాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. తారక్‌తో తనకు మంచి స్నేహం ఉందని నారా రోహిత్ అన్నారు. ఎక్కడైనా తాము ఎదురైతే మంచిగానే మాట్లాడాతుమాన్నారు. కానీ, పెద్దగా ఫోన్స్‌లలో మాట్లాడుకోవడం వంటివి మాత్రం లేవన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com